# భూముల విలువ పెంపు: రిజిస్ట్రేషన్ ఆఫీసులకు పోటెత్తిన జనం

- తెలంగాణ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద భారీ రద్దీ
- భూముల మార్కెట్ విలువలు, ఛార్జీల పెంపు నేపథ్యంలో జనం పరుగులు
- రద్దీని దృష్టిలో ఉంచుకొని పనివేళలు పొడిగించిన ప్రభుత్వం
- రాత్రి 7:30 గంటల వరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు అనుమతి

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో భూముల మార్కెట్ విలువలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయనే వార్తల నేపథ్యంలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు జనంతో కిటకిటలాడాయి. పాత ధరలకే రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకునేందుకు గురువారం ఉదయం నుంచే ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 4న రాత్రి 7:30 గంటల వరకు పనివేళలను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న వాస్తవ ధరలకు, అధికారిక రిజిస్ట్రేషన్ విలువలకూ మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడం ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇది రేపటి నుంచి -5 లో



# పెన్ పవర్



## తెలంగాణ రౌండప్





## కోర్టు తీర్పుల్లో ఏఐ వాడకంపై సుప్రీంకోర్టు నిషేధం..

### సంచలన డ్రాఫ్ట్ రూల్స్ విడుదల

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) వినియోగానికి సంబంధించి సుప్రీంకోర్టు అత్యంత కీలకమైన కీలక నిర్ణయం తీసుకున్నది.

ఇక నుంచి కోర్టు తీర్పులు ఇవ్వడంలో, కీలకమైన న్యాయపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో ఏఐ (ఌ×)ని ఉపయోగించడాన్ని పూర్తిగా నిషేధిస్తూ సుప్రీంకోర్టు కొత్త డ్రాఫ్ట్ రూల్స్ ను రూపొందించింది. అయితే, న్యాయ నిర్ణయాధికారం అనేది కేవలం మానవ మేధస్సుకు, అనుభవజ్ఞులైన న్యాయమూర్తులకు మాత్రమే పరిమితం కావాలని, ఇందులో యంత్రాల జోక్యం అక్కర్లేదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది.

**డ్రాఫ్ట్ రూల్స్‌లోని ప్రధానాంశాలు ఇవే..**

న్యాయపరమైన నిర్ణయాలు తీసుకోవడం, సాక్ష్యాధారాలను అంచనా వేయడం, తీర్పులు (Judgments/Orders) రాయడం వంటి ప్రధాన విధుల్లో ఏఐ టూల్స్ లేదా అల్గారిథమ్‌లను అస్సలు ఉపయోగించకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఏఐ సాంకేతికతను కేవలం కేసుల పరిశోధన , వివిధ భాషల్లోకి అనువాదాలు , కోర్టు రికార్డుల డిజిటలైజేషన్, కేస్ మేనేజ్‌మెంట్ వంటి పరిపాలనా పరమైన పనులకు మాత్రమే పరిమితం చేయాలని పేర్కొంది. కోర్టు కార్యకలాపాలలో ఏఐని ఎక్కడైనా ఉపయోగించినప్పుడు పూర్తి పారదర్శకత ఉండాలని, డేటా భద్రత, ప్రైవసీకి ఎలాంటి భంగం కలగకూడదని నిబంధనలలో స్పష్టంగా పేర్కొన్నారు. ఏఐ వల్ల న్యాయ వ్యవస్థ నిష్పాక్షికత దెబ్బతినే ప్రమాదం ఉందనే ఉద్దేశంతోనే సుప్రీంకోర్టు ఈ కఠిన డ్రిఫ్ట్ రూల్స్ తీసుకొచ్చినట్లుగా తెలుస్తోంది.

# పర్యావరణ పరిరక్షణే లక్ష్యం : ఫైజాన్ అహ్మద్ ఐఏఎస్

### ప్రజల్లో చైతన్యం కోసం అవగాహన పోస్టర్లు ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్..

- స్వచ్ఛమైన పర్యావరణ నిర్మాణానికి ప్రజల భాగస్వామ్యం అవసరం..
- సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలపై ప్రచారం..
- వ్యర్థాలు వేరు చేయడంపై ప్రజలకు మార్గదర్శకాలు..
- జిల్లా వ్యాప్తంగా నోటీస్ బోర్డులపై పోస్టర్ల ప్రదర్శన..
- పర్యావరణ పరిరక్షణపై చైతన్య పరచడం లక్ష్యంగా అడుగులు..



ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2026 సందర్భంగా పోస్టర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 4:**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని 99 రోజుల "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా పర్యావరణ అవగాహనకు వాల్ పోస్టర్లను మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్ ఆవిష్కరించారు.. ఈ పోస్టర్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి ప్రత్యామ్నాయాలపై అవగాహన కల్పించడం తోపాటు, ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు--2026 ప్రకారం నాలుగు రకాల వ్యర్థాలను వేరు చేయడానికి రంగుల వారీగా నిర్దేశించిన డస్ట్‌బిన్ల వినియోగంపై సందేశాలను పొందుపరిచారు.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.. పర్యావరణ సందేశాలను విస్తృతంగా ప్రజలకు చేరవేసే ఉద్దేశంతో ఈ పోస్టర్లను కలెక్టరేట్ తోపాటు జిల్లా పరిధిలోని అన్ని స్థానిక సంస్థల కార్యాలయాల నోటీస్ బోర్డులపై ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు.. పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజల్లో బాధ్యతాభావాన్ని పెంపొందించి, స్వచ్ఛమైన, హరిత, స్థిరమైన పర్యావరణ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు.. కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం, మేడ్చల్‌కు చెందిన పర్యావరణ ఇంజనీర్ బి.రాజేందర్, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్ట్ జి.లింగయ్య పాల్గొన్నారు




## చంచల్‌గూడ జైల్లో బాల్క సుమన్‌ను కలిసిన కేటీఆర్

- సింగరేణి ఆస్తులను ధ్వంసం చేయాలంటూ బాల్క సుమన్ వ్యాఖ్యలు
- చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సుమన్
- కేటీఆర్‌తో పాటు జైలుకు వెళ్లిన తలసాని, సుధీర్ రెడ్డి -5 లో



### ప్రభుత్వ భూమిలో..! 'A1, B1, C1, D1'తో..!

# ప్లాట్ నెంబర్‌లా..?

**దుండిగల్ సర్కిల్ అధికారుల చేతివాటం..?ఎనిమిది విల్లాలకు అక్రమ పర్మిషన్‌లు..**

- మల్లంపేట్ 'జిఎల్‌సి'లో ఆక్రమిత ప్రభుత్వ ఖాళీ స్థలాల కబ్జాలో భూ భకాసురులు..
- నిబంధనలకు విరుద్ధంగా 8 విల్లాలకి అక్రమంగా అనుమతులు మంజూరు..!
- మరో 16 విల్లాల దరఖాస్తులు "షార్ట్ ఫాల్" కింద పైండింగ్..!
- తప్పుడు పర్మిషన్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా తయారైన 'దుండిగల్' సర్కిల్-59 సిఎంసి..
- రూ.లక్షల్లో ముడుపులు ముట్టజెప్పి.. అక్రమ నిర్మాణాలకు లైన్ క్లియర్..?
- గత డిప్యూటీ కమిషనర్ హయాలోనే తప్పుడు పర్మిషన్‌ల బాగోతం..?
- మల్లంపేట్ 'జిఎల్‌సి'లో తప్పుడు అనుమతులకు..! సూత్రదారులు ఎవరు..?
- 2021లో నలుగురు కమిషనర్‌లు- నలుగురు టిపిఓలు..! మరి ఇప్పుడు..?
- సర్కిల్ కార్యాలయాలే వేదికగా అక్రమ పర్మిషన్‌ల దందాలపై, నిఘా వైఫల్యం.. -4 లో



01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## అమీన్‌పూర్ కూల్చివేతలపై సమగ్ర వివరాలివ్వండి

### హైడ్రాకు హైకోర్టు ఆదేశాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడ గ్రామంలోని సర్వే నం.6లో ఉన్న ఇళ్ల కూల్చివేత, చుట్టూ కంచె వేయడంపై పూర్తి వివరాలు సమర్పించాలంటూ హైడ్రాతోపాటు మున్సిపల్ అధికారులకు హైకోర్టు గురువారం ఆదేశాలు జారీ చేసింది. యథాతథస్థితి కొనసాగించాలంటూ హైకోర్టు ఉత్తర్వులున్నా.. కూల్చివేతలు చేపట్టడంపై వివరణ ఇవ్వాలని -5 లో

# అమీర్‌పేటలో భారీ అగ్ని ప్రమాదం.. స్తంభించిన ట్రాఫిక్



**హైదరాబాద్ పెన్ పవర్:**నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్ అమీర్‌పేటలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. మైత్రివనం దగ్గర్లోని కేఎస్ఆర్ షాపింగ్ మాల్‌లో మంటలు చెలరేగాయి. తొలుత ఓ ఆటబొమ్మల దుకాణంలో చెలరేగిన మంటలు క్రమంగా షాపింగ్ కాంప్లెక్స్ మొత్తం వ్యాపించాయి. పెద్ద ఎత్తున ప్లాస్టిక్ వస్తువులు ఉండడంతో మంటలు వేగంగా -5 లో

- మైత్రివనం ప్రాంతంలో అగ్నిప్రమాదం
- తొలుత ఆటబొమ్మల దుకాణంలో మంటలు
- క్రమంగా కేఎస్ఆర్ కాంప్లెక్స్‌కు వ్యాప్తి
- ఎలాంటి ప్రాణనష్టం లేదని పోలీసుల వెల్లడి
- పొగ కమ్మేయడంతో నిలిచిపోయిన ట్రాఫిక్



మల్లంపేట్ 'జివల్‌సి' క్రిబ్స్ రోడ్ నెంబర్ 10లో దర్జాగా పనులు..



మల్లంపేట్ 'జివల్‌సి'లో అక్రమ నిర్మాణాలు..

# ప్రభుత్వ భూమిలో..! 'A1,B1,C1,D1'తో..!


# ప్లాట్ నెంబర్‌లా..?

## దుండిగల్ సర్కిల్ అధికారుల చేతివాటం..?ఎనిమిది విల్లాలకు అక్రమ పర్మిషన్‌లు..

- మల్లంపేట్ 'జిఎల్‌సి'లో ఆక్రమిత ప్రభుత్వ ఖాళీ స్థలాల కబ్జాలో భూ భకాసురులు..
- నిబంధనలకు విరుద్ధంగా 8 విల్లాలకి అక్రమంగా అనుమతులు మంజూరు..!
- మరో 16 విల్లాల దరఖాస్తులు "షార్ట్ ఫాల్" కింద ఫైండింగ్..!
- తప్పుడు పర్మిషన్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా తయారైన 'దుండిగల్' సర్కిల్-59 సిఎంసి..
- రూ.లక్షల్లో ముడుపులు ముట్టజెప్పి.. అక్రమ నిర్మాణాలకు లైన్ క్లియర్..?
- గత డిప్యూటీ కమిషనర్ హయాలోనే తప్పుడు పర్మిషన్‌ల బాగోతం..?
- మల్లంపేట్ 'జిఎల్‌సి'లో తప్పుడు అనుమతులకు..! సూత్రదారులు ఎవరు..?
- 2021లో నలుగురు కమిషనర్‌లు- నలుగురు టిపిఓలు..! మరి ఇప్పుడు..?
- సర్కిల్ కార్యాలయాలే వేదికగా అక్రమ పర్మిషన్‌ల దందాలపై, నిఘా వైఫల్యం..

ఒక తప్పుడు లేఅవుట్‌లలో అక్రమ అనుమతులు మంజూరు వ్యవహారం మల్లంపేట్‌లో చర్చనీయాంశంగా మారింది.. మున్సిపాలిటీలను జీహెచ్‌ఎంసీలో విలీనానికి ముందే, ఈ అక్రమ పర్మిషన్‌ల కుంభకోణానికి తెరలేపినట్టు, తేదీల ద్వారా స్పష్టమవుతుంది.. దుండిగల్ సర్కిల్ పరిధిలోని మల్లంపేట్ గ్రామ సర్వే నెం.170/3, 170/4, 170/5 'జిఎల్‌సి' లేఅవుట్ అంటేనే అక్రమాల పుట్టగా తేల్చిన అధికారులే..! ఇప్పుడు తప్పుడు అనుమతులు మంజూరు చేయడం వివాదాస్పద విమర్శలకు తావిస్తోంది.. గత డిప్యూటీ కమిషనర్‌పై గతంలోనే ఏసిబి దాడులు నిర్వహించినా..! తీరు మారలేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఆ సారు జారీచేసిన తప్పుడు పర్మిషన్‌లతో రూ.100 కోట్లు విలువైన ప్రభుత్వ భూమికి ఎసరు పెడుతున్నారట.. దాదాపు 200 పైగా అక్రమ విల్లాలుగా గుర్తించి, మున్సిపల్ నిషేధించిన.. అదే 'జిఎల్‌సి' వెంచర్‌లో ఆక్రమిత సర్కారు భూమికి, గత కమిషనర్ తప్పుడు అనుమతులు మంజూరు చేసినట్టు, బట్టబయలు అయింది.. A1, B1, C1, D1 తో ప్లాట్ నెంబర్‌లు సృష్టించి ఎనిమిది నిర్మాణ అనుమతులు మంజూరు చేయడంలో, గత డిప్యూటీ కమిషనర్ కీలకంగా వ్యవహరించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..మల్లంపేట్‌లో ఈ భూబాగోతం, సుమారు 5-20 ఎకరాలు సర్కారీ జమీన్ కబ్జాకు స్కెచ్ వేసిన ఓ అధికారపార్టీ నాయకునికి ఆ కమిషనర్ భక్తుడట..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూన్ 4:





మల్లంపేట్ సర్వే నెంబర్లు 170/3, 170/4, 170/5లో అక్రమ రిజిస్ట్రేషన్‌ల ఆరోపణలు.. ఆపై తప్పుడు ప్లాట్ నెంబర్‌లు సృష్టించి, ఎనిమిది అక్రమ పర్మిషన్‌లు మంజూరు చేసిన అధికారులు పక్కా పథకం ప్రకారం, సంబంధిత 8 విల్లాలకు మార్టిగేజ్ రిజిస్ట్రేషన్‌లు చేయడంపై విచారణకు డిమాండ్ చేసినా పట్టించుకోకుండా అధికారుల బరితెగింపుపై విమర్శలు వస్తున్నాయి.. కొనుగోలు చేసిన భూమి కంటే.. అదనంగా రిజిస్ట్రేషన్‌లు జరిగాయని, ఫిర్యాదులు వచ్చినప్పటికీ, దున్నపోతు మీద వర్షం పడిన చందంగా తయారైంది.. దుండిగల్ మండలం, దుండిగల్ సర్కిల్-59 సిఎంసి పరిధిలోని, మల్లంపేట్ గ్రామ శివారు సర్వే నెంబర్లు 170/3, 170/4, 170/5లో, 8 అక్రమ విల్లాలకు సంబంధించి, అక్రమ మార్ట్‌గేజ్ రిజిస్ట్రేషన్‌లు జరిగాయని ఆరోపిస్తూ, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆకుల సతీష్ కోరారు.. ఆర్‌టీఐ ద్వారా లభించిన సమాచారం ప్రకారం గతంలో జరిగిన లావాదేవీలలో, బిల్డర్ భూ ఆక్రమణలకు పాల్పడినట్లు తేటతెల్లం అయింది.. కొనుగోలు చేసిన భూమి కంటే, అదనపు భూమికి రిజిస్ట్రేషన్ జరిగినట్లు రికార్డులు సూచిస్తున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.. అయినప్పటికీ ప్రభుత్వ భూమి కబ్జాపై రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం వహిస్తుంటే..! సంబంధిత సర్కార్ భూమిలో అవినీతి అధికారులు అక్రమ విల్లాలకు అనుమతులు మంజూరు చేయడంపై స్థానికులు మండి పడుతున్నారు..

## వివాదాస్పద భూములకు దుండిగల్ సర్కిల్ పర్మిషన్‌లు..

దుండిగల్ సర్కిల్-59 సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వివాదాస్పద ప్రభుత్వ భూమిలో అక్రమంగా అనుమతులు మంజూరు చేయడమేగాక, అనుమతుల ఆధారంగా, రిజిస్ట్రేషన్లు కొనసాగడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.. ఈ అక్రమ రిజిస్ట్రేషన్‌లతో ఇతరులకు హక్కులు ఏర్పడి.. ప్రభుత్వ భూములకు, ప్రజా ప్రయోజనాలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.. వెంటనే పర్మిషన్‌లు రద్దు చేసి, మార్ట్‌గేజ్ రిజిస్ట్రేషన్లను కూడా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.. దుండిగల్ రెవెన్యూ, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం ఖరీదు రూ.100 కోట్లు విలువైన ప్రభుత్వ భూమి అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఒకదానికి ఒకటి చైన్ సిస్టమ్‌తో ముడిపడిన ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, సిఎంసి కమిషనర్ దృష్టి సారించి తక్షణమే క్రయవిక్రయాలు నిలిపి వేయకపోతే, తప్పుడు రిజిస్ట్రేషన్‌లు ప్రోత్సహించిన వారు అవుతారని అన్నారు.. అవసరమైతే రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 22-ఏ కింద భూములను నోటిపై చేసి ప్రజా ప్రయోజనాలను కాపాడాలని, విచారణలో అక్రమాలు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు..

## విచిత్ర రీతిలో ప్లాట్ నెంబర్‌లు సృష్టి..

మల్లంపేట్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్లు 170/1, 170/3, 170/4 170/5లో అక్రమ లేఅవుట్లు, అనధికార విల్లాల నిర్మాణాలు, నకిలీ రిజిస్ట్రేషన్‌లు, చట్టవిరుద్ధంగా భవన నిర్మాణ అనుమతుల వ్యవహారంలో, విచిత్ర రీతిలో ప్లాట్ నెంబర్‌లు సృష్టించడం ఒకవంతైతే, వాటికి తప్పుడు నిర్మాణం అనుమతులు మంజూరు చేయడం గమనార్హం.. మల్లంపేట్ 'జిఎల్‌సి' క్రిబ్స్ కాలనీలోని రోడ్ నెంబర్ 10లో ఎటువంటి అప్రూవ్డ్ లేఅవుట్‌గా ఆధారాలు లేనప్పటికీ..! A1, B1, C1, D1 తో ప్లాట్ నెంబర్‌లు సృష్టించి, నిబంధనలకు విరుద్ధంగా ఎనిమిది విల్లాలకి అక్రమంగా అనుమతులు మంజూరు జారీ అయ్యాయి..! మరో 16 విల్లాలకు దరఖాస్తులు "షార్ట్ ఫాల్" కింద ఫైండింగ్‌లో పెట్టారు.. అందులో 'జిఎల్‌సి' బిల్డర్ గుర్రం విజయలక్ష్మికి చెందిన ఐదు అనుమతులకు దరఖాస్తులు ఉన్నట్టు బయట పడ్డాయని స్థానికులు ఆరోపించారు..



పిల్లర్‌ల నడుమ మట్టినింపి జేసిబితో చదును..





# 55యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తే సహించం

## పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ యువత ఒక్క విషయం స్పష్టంగా గమనించాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వంటి నాయకుల మాటలు నమ్మి యువత తమ భవిష్యత్తును ప్రమాదంలో పడేసుకోవద్దని సూచించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని, తెలంగాణ ప్రజలు ఆ పాలనను దగ్గర నుంచి చూశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి ఏడాదిలోనే సుమారు 50 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేసి, పారదర్శకంగా నియామకాలు చేపట్టిందని తెలిపారు. యువతకు

ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, ముఖ్యంగా మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని పేర్కొన్నారు.



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## భూముల విలువ పెంపు: రిజిస్ట్రేషన్ ఆఫీసులకు పోటెత్తిన జనం

-3 పేజి తరువాయి

అమలులోకి వస్తుండటంతో, పెరిగే ఛార్జీల భారం నుంచి తప్పించుకునేందుకు కొనుగోలుదారులు కార్యాలయాల వద్ద బారులు తీరారు. ప్రజల రద్దీ, విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న రెవెన్యూ శాఖ, ప్రత్యేకంగా గురువారం పనివేళలను పొడిగించింది. టోకెన్లు తీసుకున్న వారందరి రిజిస్ట్రేషన్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. ప్రభుత్వం పనివేళలు పొడిగించి సౌలభ్యం కల్పించినా, భారీ సంఖ్యలో జనం రావడంతో వ్యవస్థపై ఒత్తిడి నెలకొంది.

## చంచల్‌గూడ జైల్లో బాల్క సుమన్‌ను కలిసిన కేటీఆర్

**హైదరాబాద్ పెన్ పవర్:** చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ములాఖత్‌లో కలిశారు. కేటీఆర్‌తో పాటు పార్టీ సీనియర్ నేతలు తలసాని శ్రీనివాస్ యాదవ్, సుధీర్ రెడ్డి కూడా బాల్క సుమన్‌ను పరామర్శించిన వారిలో ఉన్నారు. జైల్లో ఉన్న సుమన్‌కు పార్టీ పూర్తి అండగా ఉంటుందని ఈ సందర్భంగా కేటీఆర్ భరోసా ఇచ్చారు.

**అసలు కేసు నేపథ్యం ఏంటి?**

సింగరేణి కాలరీస్ ఆస్తులను ధ్వంసం చేయాలంటూ, రైలు పట్టాలు కోసేయాలంటూ బాల్క సుమన్ ఇటీవల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆయనపై నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆ తర్వాత ఈ కేసును బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. గడిచిన మే 26న తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నిర్వహించిన బహిరంగ సభలో బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ.. సింగరేణి కాలరీస్‌కు చెందిన జూనియర్ అసిస్టెంట్ ఆనంద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ అరెస్ట్ చర్యలు చేపట్టారు.

## అమీర్‌పేటలో భారీ అగ్ని ప్రమాదం.. స్తంభించిన ట్రాఫిక్

-3 పేజి తరువాయి

అంటుకున్నాయి. మైత్రివనం ప్రాంతంలో అనేక ఆఫీసులు, కోచింగ్ సెంటర్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు ఉంటాయనే విషయం తెలిసిందే. మంటల ధాటికి ఆ ప్రాంతమంతా పెద్ద ఎత్తున పొగ అలముకుంది. రోడ్డు కనపడనంత తీవ్రంగా పొగ కమ్మేయడంతో ట్రాఫిక్ స్తంభించిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నాయి. నాలుగు ఫైరింజన్లు మంటలను ఆర్పుతున్నాయి. మరోవైపు పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. మంటలు చెలరేగిన వెంటనే షాపింగ్ కాంప్లెక్స్‌లోని వారంతా బయటకు పరిగెత్తుకొచ్చారు. దీంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని ప్రాథమికంగా పోలీసులు తేల్చారు. కానీ, చాలా దుకాణాలు దగ్ధం అవడంతో ఆస్తి నష్టం మాత్రం భారీగా ఉండే అవకాశం ఉంది. అలాగే షార్ట్ సర్క్యూటే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు. మరోవైపు సమీపంలోనే మెట్రో స్టేషన్‌లో కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం లేదని అధికారులు తెలిపారు. సర్వీసులు యథావిధిగా కొనసాగుతున్నట్లు చెప్పారు.

## మీన్‌పూర్ కూల్చివేతలపై సమగ్ర వివరాలివ్వండి

-3 పేజి తరువాయి

పేర్కొంది. కూల్చివేతలు, ఫెన్సింగ్, నిర్మాణ అనుమతులను పెండింగ్‌లో ఉంచడంపై పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ ప్రతివాదులైన రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి, జిల్లా కలెక్టర్, అమీన్‌పూర్ తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, హైడ్రాలకు నోటీసులు జారీ చేస్తూ విచారణను ఈ నెల 15కు వాయిదా వేసింది. పటేల్‌గూడ గ్రామంలో 28 ఇళ్లు కూల్చివేసి ఫెన్సింగ్ వేయడాన్ని సవాల్ చేస్తూ తమ్మిశెట్టి శ్రీకాంత్, మరో 21 మంది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ నగేశ్ భీమపాక గురువారం విచారణ చేపట్టారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది రామవరం చంద్రశేఖర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. అనుమతించిన లేఔట్‌లో ప్లాట్లు కొనుగోలు చేసి రూపాయి రూపాయి కూడబెట్టుకుని కట్టుకున్న ఇళ్లను గృహ ప్రవేశం చేసిన వారంలోపే హైడ్రా కూల్చివేసిందన్నారు. శనివారం నోటీసు ఇచ్చి ఆదివారం కూల్చివేసిందని.. హైకోర్టు ఉత్తర్వులను చూపినా పట్టించుకోలేదని పేర్కొన్నారు. బలహీనులైన 28 పేద కుటుంబాలపై హైడ్రా ప్రతాపం చూపిందన్నారు. కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలు చేసినా పట్టించుకోవడంలేదని, ఒక్క అధికారికీ శిక్ష పడిన దాఖలాలు లేవన్నారు. కంచె తొలగింపునకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. అది సర్కారు భూమి అని, గడువు మంజూరు చేస్తే కౌంటర్లు దాఖలు చేస్తామన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి.. అధికారుల వాదన విన్న తర్వాత ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు.

**ఆ స్థలం వ్యవహారంలో జోక్యం చేసుకోవడం లేదు**

**–హైడ్రా**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లిలో సర్వే నం.1003 నుంచి 1006 వరకు ఉన్న 13.17 ఎకరాల వ్యవహారంలో ఎలాంటి జోక్యం చేసుకోవడంలేదంటూ హైడ్రా గురువారం హైకోర్టుకు నివేదించింది. వివిధ కోర్టు ఉత్తర్వులున్నా.. స్వయంగా ఇచ్చిన హామీకి విరుద్ధంగా ఈ స్థలంలో రాత్రికిరాత్రి కూల్చివేతలు చేపట్టారంటూ హైడ్రాను తప్పుబట్టిన హైకోర్టు.. నిర్మాణాలను పునరుద్ధరించాలంటూ ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కాంపౌండ్ ఫెన్సింగ్, సెక్యూరిటీ గదులు, ప్రవేశ ద్వారాలను కూల్చివేయడం, యంత్రాలు, ఇతర పరికరాలను ధ్వంసం చేయడంతోపాటు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తూ హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారంటూ ఎన్‌వీఎన్ కన్‌స్ట్రక్షన్స్ దాఖలు చేసిన మూడు వేర్వేరు కోర్టు ధిక్కరణ పిటిషన్లపై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టారు. ఆ స్థలంలో జోక్యం చేసుకోవడంలేదన్న హైడ్రా వాదనను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి.. విచారణను ఈ నెల 8కి వాయిదా వేశారు.

## సస్పెన్షన్‌లో ఉన్న అదనపు ఎస్పీకి ఏసీబీ షాక్

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ ఏసీబీ చేపట్టిన కీలక దాడుల్లో మరో ఉన్నతాధికారి అక్రమాస్తుల కేసులో చిక్కుకున్నారు. ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్న తెలంగాణ అదనపు పోలీసు సూపరింటెండెంట్ ఏఎస్పీ నాయిని భుజంగరావుపై ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టిన ఆరోపణలతో ఏసీబీ కేసు నమోదు చేసింది. సేవా కాలంలో అవినీతి చర్యలు, అనుమానాస్పద మార్గాల ద్వారా భారీగా ఆస్తులు సంపాదించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలడంతో ఈ కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

ఏసీబీ విడుదల చేసిన ప్రెస్‌నోట్ ప్రకారం,నాయిని భుజంగరావు తనకు తెలిసిన ఆదాయ వనరులకు మించి భారీ స్థాయిలో ఆస్తులు కూడబెట్టినట్లు సమాచారం అందడంతో అధికారులు విచారణ ప్రారంభించారు. ప్రాథమిక ఆధారాలు లభించడంతో అవినీతి నిరోధక చట్టం, 1988–2018 సవరణల ప్రకారం సెక్షన్ 13(1)(బి), 13(2) కింద కేసు నమోదు చేశారు.

ఈ కేసులో భాగంగా జూన్ 3న ఏసీబీ అధికారులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంతో పాటు బంధువులు, బినామీలు, అనుబంధ వ్యక్తులకు చెందిన మొత్తం 15 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో భారీ స్థాయిలో ఆస్తుల పత్రాలు, నగదు, బంగారం మరియు ఇతర విలువైన వస్తువులు బయటపడినట్లు అధికారులు పేర్కొన్నారు.

సోదాల్లో సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో 27.29 ఎకరాల వ్యవసాయ భూములకు సంబంధించిన పత్రాలు, ఐదు ఓపెన్ ప్లాట్లు, రెండు ఇళ్లు, అలాగే హైదరాబాద్‌లో ఒక వాణిజ్య భవనం ఉన్నట్లు గుర్తించారు.అదనంగా రూ.3.83 లక్షల నగదు, రూ.8 లక్షల బ్యాంక్ నిల్వలు, దాదాపు ఒక కిలో బంగారు ఆభరణాలు లభించినట్లు ఏసీబీ వెల్లడించింది.

అలాగే, సోదాల్లో మారుతి స్విఫ్ట్, కియా సెల్టోస్ వాహనాలు కూడా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు గుర్తించిన మొత్తం ఆస్తుల విలువ రూ.5,92,54,500గా అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే మార్కెట్ విలువ ప్రకారం ఈ ఆస్తుల ధరలు ఇంకా అధికంగా ఉండే అవకాశముందని అధికారులు అభిప్రాయపడ్డారు.

ఇంకా సంచలన అంశంగా, నాయిని భుజంగరావు నివాసంలో 29 మద్యం బాటిళ్లు కూడా లభించినట్లు ఏసీబీ పేర్కొంది. దీనిపై అవసరమైన చర్యల కోసం ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం అందించినట్లు వెల్లడించింది.

ప్రస్తుతం మరిన్ని ఆస్తులపై ధృవీకరణ, విచారణ కొనసాగుతోందని ఏసీబీ తెలిపింది. నిందిత అధికారిని నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే సురక్షిత సమాజ నిర్మాణం సాధ్యం

**హైదరాబాద్ పెన్ పవర్:**

: ప్రజల భాగస్వామ్యంతోనే సురక్షితమైన, శాంతియుతమైన సమాజ నిర్మాణం సాధ్యమని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా తంగళ్ళపల్లి మండలం తడూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా గ్రామస్తులతో ముచ్చటించి వారి సమస్యలు తెలుసుకొని పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...రోడ్డు భద్రత మన అందరి బాధ్యత అని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్డరోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నరు. వాహనదారులు తమ స్వీయారక్షణార్థం,కుటుంబ క్షేమం కొసం తప్పని సరిగా హెల్మెట్ సిట్ బెల్ట్ ధరించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నపడం, ర్యాష్ డ్రైవింగ్,రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయవద్దని,మైనర్ డ్రైవింగ్ పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీలు గ్రామాల్లో ఉన్న రహదారి భద్రతా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న ప్రధాన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో గ్రామ రోడ్ సేఫ్టీ కమిటీల పాత్ర కీలకమని తెలిపారు. మహిళలు, యువతులు, బాలికలు జిల్లా షి టీమ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కూల్, కాలేజ్,పని చేసే ప్రదేశాల్లో మహిళలు విద్యార్థినులు ఏమైనా ఇబ్బందులు ఎదురుకుంటే నిర్భయంగా షి టీమ్ నంబర్ 87126 56425 నంబర్ ని



సంప్రదించాలని సూచించారు.

భరోసా కేంద్రం ద్వారా లీగల్, వైద్య సహాయం, మానసిక కౌన్సెలింగ్ సేవలు అందిస్తారని తెలిపారు.

మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రజలు పోలీసు శాఖకు సహకరిస్తు మాధకద్రవ్యాల నిర్ములనలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సిఐ నాగేశ్వరరావు, ఎస్ఐ ఉపేందర్ చారి, వివిధ శాఖల అధికారులు,గ్రామ సర్పంచ్, ప్రజలు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:**

జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు, తరలింపుపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్, వాహనాలు, ఇతర అంశాలపై పౌర సరఫరాల శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సహకార శాఖ, మెప్మా, రవాణా శాఖ, వ్యవసాయ శాఖ, తదితర శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి గురువారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, హమాలీల సంఖ్య, గన్ని సంచులు, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు మూసి వేశారు.. తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. అపరెల్ పార్క్, గోదాముల్లో ధాన్యానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలని సూచించారు. కొనుగోళ్ల ప్రక్రియలో వేగం పెంచాలని ఆదేశించారు. కొనుగోళ్లు తుది దశకు చేరిన కేంద్రాల నుంచి హమాలీలు, వాహనాలను ఇతర కేంద్రాలకు తరలించాలని సూచించారు. ధాన్యానికి అనుగుణంగా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు, తరలింపు, అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతంగా చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.

## ఈ నెల 8న ఇండియా కూటమి పక్షాల భేటీ

**హైదరాబాద్ పెన్ పవర్:** వివిధ రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం, కూటమిలో నెలకొన్న అభిప్రాయ భేదాల నేపథ్యంలో విపక్షాల 'ఇండియా' కూటమి పార్టీలు 8 న ఢిల్లీలో భేటీ కానున్నాయి. కేంద్ర ప్రభుత్వంపై ఉమ్మడి కార్యాచరణ ప్రకటించడం, ప్రతిపక్ష ఐక్యతను బలోపేతం చేయడం ఈ భేటీ ప్రధాన లక్ష్యాలు. ద్రవ్యోల్బణం, ఇంధన ధరలు, నిరుద్యోగం, పరీక్షా పత్రాల లీకేజీలు వంటి ప్రజా సమస్యలపై సంయుక్త పోరాటానికి వ్యూహాలు ఖరారు చేయనున్నారు.

## ముగిసిన మజ్జిగ వితరణ చలివేంద్రం కార్యక్రమం-

**హైదరాబాద్ పెన్ పవర్:** వేసవికాలం సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో గత ఏప్రిల్ 24న ఆళ్లగడ్డ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో ప్రారంభమైన మజ్జిగ వితరణ కార్యక్రమం ప్రతి గురువారం మరియు ఆదివారం రోజుల్లో కొనసాగుతూ గురువారం జూన్ 4వ తేదీన ముగిసినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం కు సత్యసాయి సేవా సంస్థలు నంద్యాల జిల్లా అధ్యక్షుడు నారాయణ రెడ్డి జ్ఞాపిక అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో సమితి కన్వీనర్ కృష్ణ, డా సుబ్బారావు, డా నరేంద్ర దేవ్ సత్యసాయి సేవాదళ్ సభ్యులు ఆర్టీసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 2027లో కేటీఆర్ పాదయాత్ర

**హైదరాబాద్, జూన్ 4 పెన్ పవర్:**
ఏ పార్టీ నేత పాద యాత్ర చేసే ఎన్నికల్లో ఆ పార్టీ గెలవడం ఖాయం. ఈ సంప్రదాయం తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్.రాజశేఖరరెడ్డి ఈ పాదయాత్రల సంస్కృతికి శ్రీకారం చుట్టారు. పదేళ్ల టీడీపీని గద్దెలోకి దించేందుకు ఆయన పాదయాత్ర చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత వైఎస్సార్ తనయుడు జనగ్ కూడా పాదయాత్ర చేశారు. రాష్ట్ర విభజన తర్వాత 2019లో అధికారంలోకి వచ్చారు. ఇక 2023లో టీడీపీ నేత లోకేశ్ పాదయాత్ర చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చింది. 2022లో తెలంగాణలో రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఇదే సెంటిమెంటు కొనసాగించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పాదయాత్రను ఎంచుకున్నారు.2027లో రాష్ట్రవ్యాప్త పాదయాత్ర చేపట్టనున్నట్లు తాజాగా కేటీఆర్ ప్రకటించారు. గతంలో కూడా చెప్పాడు. ఇది తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చనీయాంశమైంది. తాజాగా "ఈలోపు ఫిట్ అవుతాను" అని చెప్పుతూ, పాదయాత్ర మార్గం పార్టీ చర్చల అనంతరం నిర్ణయిస్తామని తెలిపారు. ఇది సాధారణ ప్రకటన కాదు. ఇది బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం తీసుకురావడంలో భాగమని విశ్లేషకులు భావిస్తున్నారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి అధికారం లక్ష్యంగా ఈ పాదయాత్రం ఉంటుందని పేర్కొంటున్నారు. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బీఆర్ఎస్‌కు ప్రజల మధ్య ఒక దూరం ఏర్పడిందని. ఇది చాలా ముఖ్యమైన అంగీకారం. ఎందుకంటే, ఏ పార్టీ అయినా అధికారంలో ఉన్నప్పుడు పాలనా యాంత్రికత, అధికార దూరం వల్ల గ్రామీణ--ప్రజా స్థాయి సంబంధాలు బలహీనపడతాయి. బీఆర్ఎస్ ఈ వాస్తవాన్ని అంగీకరించి, పాదయాత్ర ద్వారా ఆ అంతరాన్ని తగ్గించాలని నిర్ణయించుకోవడం రాజకీయంగా బాధ్యతావంతమైన వైఖరి.ఏ పార్టీ నేత పాద యాత్ర చేసే ఎన్నికల్లో ఆ పార్టీ గెలవడం ఖాయం. ఈ సంప్రదాయం తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్.రాజశేఖరరెడ్డి ఈ పాదయాత్రల సంస్కృతికి శ్రీకారం చుట్టారు. పదేళ్ల టీడీపీని గద్దెలోకి దించేందుకు ఆయన పాదయాత్ర చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత వైఎస్సార్ తనయుడు జనగ్ కూడా పాదయాత్ర చేశారు. రాష్ట్ర విభజన తర్వాత 2019లో అధికారంలోకి వచ్చారు. ఇక 2023లో టీడీపీ నేత లోకేశ్ పాదయాత్ర చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చింది. 2022లో తెలంగాణలో రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఇదే సెంటిమెంటు కొనసాగించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పాదయాత్రను ఎంచుకున్నారు.

2027లో జనంలోకి..

2027లో రాష్ట్రవ్యాప్త పాదయాత్ర చేపట్టనున్నట్లు తాజాగా కేటీఆర్ ప్రకటించారు. గతంలో కూడా చెప్పాడు. ఇది తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చనీయాంశమైంది. తాజాగా "ఈలోపు ఫిట్ అవుతాను" అని చెప్పుతూ, పాదయాత్ర మార్గం పార్టీ చర్చల అనంతరం నిర్ణయిస్తామని తెలిపారు. ఇది సాధారణ ప్రకటన కాదు. ఇది బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం తీసుకురావడంలో భాగమని విశ్లేషకులు భావిస్తున్నారు. 2028



అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి అధికారం లక్ష్యంగా ఈ పాదయాత్రం ఉంటుందని పేర్కొంటున్నారు. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బీఆర్ఎస్‌కు ప్రజల మధ్య ఒక దూరం ఏర్పడిందని. ఇది చాలా ముఖ్యమైన అంగీకారం. ఎందుకంటే, ఏ పార్టీ అయినా అధికారంలో ఉన్నప్పుడు పాలనా యాంత్రికత, అధికార దూరం వల్ల గ్రామీణ--ప్రజా స్థాయి సంబంధాలు బలహీనపడతాయి. బీఆర్ఎస్ ఈ వాస్తవాన్ని అంగీకరించి, పాదయాత్ర ద్వారా ఆ అంతరాన్ని తగ్గించాలని నిర్ణయించుకోవడం రాజకీయంగా బాధ్యతావంతమైన వైఖరి.వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి చంద్రబాబు నాయుడు, రాహుల్ గాంధీ వరకు అనేక నాయకులు పాదయాత్రల ద్వారా తమ రాజకీయ జీవితాల్లో కీలక మలుపులు తిప్పుకున్నారు. కేటీఆర్ కూడా ఇప్పుడు అదే మార్గం ఎంచుకోవడం ఆయన ఇమేజ్‌ను 'హై--టెక్, అర్బన్ నాయకుడి' నుంచి 'ప్రజా నాయకుడి'గా మార్చుకోవాలన్న తపనను సూచిస్తోంది. కేటీఆర్ మరో ముఖ్యమైన విషయం స్పష్టం చేశారు. 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగా పోటీ చేస్తుందని, ఎలాంటి కూటములు లేవని. ఇది ఒకవైపు ధైర్యవంతమైన నిర్ణయం కాగా, మరోవైపు ప్రస్తుత రాజకీయ సమీకరణాల్లో ఆఖకి పెద్ద సవాలు కూడా. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉన్న అసంతృప్తి బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తున్నప్పటికీ, పార్టీ సంస్థాగత బలం గణనీయంగా తగ్గింది. ఈ నేపథ్యంలో పాదయాత్ర ద్వారా కేడర్‌ను పునరుజ్జీవింపజేయడం, కొత్త నాయకత్వాన్ని గుర్తించడం, ప్రజల సమస్యలను నేరుగా అర్థం చేసుకోవడం అత్యంత కీలకం.కేటీఆర్ పాదయాత్ర విజయవంతమైతే, అది బీఆర్ఎస్‌ను మళ్లీ తెలంగాణ రాజకీయాల్లో ప్రధాన ఆప్షన్‌గా నిలబెట్టవచ్చు. ముఖ్యంగా గ్రామీణ తెలంగాణలో ఇప్పటికీ ఉన్న సానుభూతిని మళ్లీ సక్రమంగా ఉపయోగించుకోవడానికి ఇది ఉపయోగపడవచ్చు. అయితే, పాదయాత్ర కేవలం నడక మాత్రమే కాదు. దాని వెనుక స్పష్టమైన అజెండా, ప్రజల సమస్యలపై నిజమైన దృష్టి, స్థిరమైన సందేశం ఉండాలి. లేనప్పుడు ఇది ఒక ఏడాది ముందు ఎన్నికల డ్రామాగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. 2027లో ఆయన పాదయాత్ర ఎంతవరకు ప్రజలను ఆకట్టుకుంటుందనేది రాబోయే రోజుల్లో తేలాల్సి ఉంది.వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి చంద్రబాబు నాయుడు, రాహుల్ గాంధీ వరకు అనేక నాయకులు పాదయాత్రల ద్వారా తమ రాజకీయ జీవితాల్లో కీలక మలుపులు తిప్పుకున్నారు.

కేటీఆర్ కూడా ఇప్పుడు అదే మార్గం ఎంచుకోవడం ఆయన ఇమేజ్‌ను 'హై--టెక్, అర్బన్ నాయకుడి' నుంచి 'ప్రజా నాయకుడి'గా మార్చుకోవాలన్న తపనను సూచిస్తోంది. కేటీఆర్ మరో ముఖ్యమైన విషయం స్పష్టం చేశారు. 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగా పోటీ చేస్తుందని, ఎలాంటి కూటములు లేవని. ఇది ఒకవైపు ధైర్యవంతమైన నిర్ణయం కాగా, మరోవైపు ప్రస్తుత రాజకీయ సమీకరణాల్లో ఆఖకి పెద్ద సవాలు కూడా. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉన్న అసంతృప్తి బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తున్నప్పటికీ, పార్టీ సంస్థాగత బలం గణనీయంగా తగ్గింది. ఈ నేపథ్యంలో పాదయాత్ర ద్వారా కేడర్‌ను పునరుజ్జీవింపజేయడం, కొత్త నాయకత్వాన్ని గుర్తించడం, ప్రజల సమస్యలను నేరుగా అర్థం చేసుకోవడం అత్యంత కీలకం.కేటీఆర్ పాదయాత్ర విజయవంతమైతే, అది బీఆర్ఎస్‌ను మళ్లీ తెలంగాణ రాజకీయాల్లో ప్రధాన ఆప్షన్‌గా నిలబెట్టవచ్చు. ముఖ్యంగా గ్రామీణ తెలంగాణలో ఇప్పటికీ ఉన్న సానుభూతిని మళ్లీ సక్రమంగా ఉపయోగించుకోవడానికి ఇది ఉపయోగపడవచ్చు. అయితే, పాదయాత్ర కేవలం నడక మాత్రమే కాదు. దాని వెనుక స్పష్టమైన అజెండా, ప్రజల సమస్యలపై నిజమైన దృష్టి, స్థిరమైన సందేశం ఉండాలి. లేనప్పుడు ఇది ఒక ఏడాది ముందు ఎన్నికల డ్రామాగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. 2027లో ఆయన పాదయాత్ర ఎంతవరకు ప్రజలను ఆకట్టుకుంటుందనేది రాబోయే రోజుల్లో తేలాల్సి ఉంది.

# తెరపైకి నీటి కుంటలు

**నిజామాబాద్, జూన్ 4 పెన్ పవర్:**
12 లక్షల లీటర్ల నిల్వ.. 20 మీటర్ల వెడల్పు.. 20 మీటర్ల పొడవు.. 3 మీటర్ల లోతుతో నీటి కుంట నిర్మించుకుంటే సుమారు 12 లక్షల లీటర్ల నీరు నిల్వ చేసుకోవచ్చు. ఇందుకు ఉద్యానశాఖ 50 శాతం రాయితీ ఇస్తోంది. కష్టకాలంలో బిందు సేద్యం ద్వారా పంటలకు నీటి తడులు అందించొచ్చు. తద్వారా దిగుబడులు పెంచుకోవచ్చు. బోరు బావులపై భారాన్ని తగ్గించొచ్చు. సిల్పాలిన్ షీట్తో కుంటకు లైనింగ్ చేసుకోవడం ద్వారా నీటి లీకేజీని అరికట్ ఎక్కువ రోజులు నిల్వ ఉండేలా చేసుకోవచ్చు.ఖరీఫ్ పంటల సాగుకు ఇంకా సమయం ఉన్నందున రైతులు వెంటనే నీటి కుంటలు తవ్వుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. వర్షాధారంగా పంటలు పండించే మెట్ట ప్రాంతాల్లో ఇవి కీలకంగా ఉంటాయని చెబుతున్నారు. పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, మిరప, పసుపు ఇలా... దీర్ఘకాలం సాగులో ఉండే ఈ పంటలకు నీటి తడులు తరచూ అందించాల్సి ఉంటుంది. చాలాచోట్ల నీటి వనరులు అందుబాటులో లేని కారణంగా కొంతమంది రైతులు ఉద్యాన పంటల సాగులో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటివారికి తక్షణ ఉపాయంగా నీటి కుంటలను సూచిస్తోంది ఉద్యానశాఖ.ఎందుకంటే... నిర్దేశిత పరిమాణంలో నీటి కుంటలను తవ్వుకోవడం వల్ల సాగునీటి ఇబ్బందులుండవు. ప్రస్తుతం పొలాలు ఖాళీగా ఉన్నందున రైతులు దృష్టి సారించొచ్చు. కుంటల పరిమాణం ఆధారంగా రాయితీలు వినియోగించుకోవచ్చు. మిర్చి సాగులో కీలక దశలో ఒక్క తడి అందించకపోయినా దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. వర్షాభావ పరిస్థితుల్లో రైతులు కిలోమీటర్ల దూరం నుంచి ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చుకున్న ఘటనలెన్నో ఉన్నాయి. బోధన్ మండలంలోని పెగడపల్లి, భూలక్ష్మి క్యాంప్,

బర్దిపూర్, సాలంపాడు సాలుర మండలాల్లో ఈ గుంటలో నిర్మిస్తున్నారు.ప్రాంతాల్లో అప్పటికప్పుడు నీటి కుంటలు తవ్విన పరిస్థితులూ ఉన్నాయి. ఈ నేపథ్యంలో వేసవిలోనే నీటి కుంటలు తవ్వుకుంటే కాస్త వర్షం కురిసినా.. నీటిని ఒడిసిపట్టి నిల్వ చేసుకోవచ్చు. వర్షాలు కాస్త ఆలస్యమైనా.. కాలువలకు నీటి విడుదలలో జాప్యం జరిగినా.. ఇవి ఉపయోగపడతాయి. పంట కుంటల వల్ల పొలంలో 5 సెంట్ల వరకు సాగుకు ఉపయోగపడదన్న అపోహలో కొంతమంది రైతులున్నారు. వాటి ఆవశ్యకతను గుర్తించాలని జలవనరుల నిపుణులు సూచిస్తున్నారు.

# ఏఐ హబ్ గా మారుతున్న హైదరాబాద్

**హైదరాబాద్, జూన్ 4 పెన్ పవర్:**
గ్లోబల్ ఐటీ రంగంలో తనదైన ముద్ర వేసిన హైదరాబాద్ నగరం.. ఇప్పుడు సరికొత్త సాంకేతిక విప్లవానికి వేదికగా మారుతోంది. సాధారణ ఐటీ సేవల దశ నుంచి ఒక అడుగు ముందుకేసి.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , హైపర్‌స్కేల్ డేటా సెంటర్ల హబ్‌గా అవతరిస్తోంది. ప్రముఖ అంతర్జాతీయ ప్రాపర్టీ కన్సల్టెంట్ 'నైట్ ఫ్రాంక్ ఇండియా' విడుదల చేసిన ఇండియా డేటా సెంటర్ మార్కెట్ అప్‌డేట్ 2025 నివేదికలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. గత మూడేళ్ల కాలంలోనే హైదరాబాద్ తన లైవ్ ఐటీ సామర్థ్యాన్ని రెట్టింపు కంటే ఎక్కువ స్థాయికి పెంచుకోవడం విశేషం.నివేదిక వివరాల ప్రకారం.. 2022 సంవత్సరంలో కేవలం 60.9 మెగావాట్లుగా ఉన్న హైదరాబాద్ లైవ్ ఐటీ సామర్థ్యం.. 2025 చివరి నాటికి ఏకంగా 151.4 మెగావాట్లకు చేరుకుంది. రాబోయే పదేళ్ల కాలంలో హైదరాబాద్‌లో దాదాపు 1.9 గిగావాట్ల సామర్థ్యంతో కూడిన డేటా సెంటర్ల అభివృద్ధి పనులు ప్రాథమిక దశలో ఉన్నాయి. దేశంలోనే అతిపెద్ద హైపర్‌స్కేల్ హబ్‌గా ఉన్న ముంబై మొత్తం సామర్థ్యం 3.9 గిగావాట్లు కాగా.. తర్వాతి స్థానంలో హైదరాబాద్ నిలిచి తన సత్తా చాటింది.హైదరాబాద్ గ్లోబల్ ఏఐ డేటా సెంటర్ హబ్‌గా ఎదగడానికి తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చొరవలు ప్రధాన కారణమని నివేదిక



చెప్పింది.హైదరాబాద్‌లో డేటా సెంటర్ల డిమాండ్ కూడా క్రమంగా మారుతోందని నివేదికలో వెల్లడైంది. 2024లో నగరం 19.2 మెగావాట్ల డేటా స్పేస్ వినియోగాన్ని నమోదు చేసింది. 2025లో ఈ డిమాండ్ కొంత మేర స్థిరంగా ఉన్నప్పటికీ.. మార్కెట్‌లో ఖాళీల శాతం సగటున 23 శాతంగా నమోదైంది. అంటే రాబోయే రోజుల్లో ఏఐ టెక్నాలజీ ఆధారంగా రానున్న భారీ డిమాండ్‌ను తట్టుకునేందుకు వీలుగా పేర్కొంది. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులతో పాటు హై-డెన్సిటీ గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు, భారీ స్థాయి శిక్షణ కంప్యూట్, లిక్విడ్ కూలింగ్ టెక్నాలజీల ఏర్పాటుకు ప్రభుత్వం ఇస్తున్న ప్రత్యేక ప్రోత్సాహకాలు అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని మార్కెట్ ప్రస్తుతం నిర్మాణ దశలో ఉందని నివేదిక విశ్లేషించింది. ఈ దూకుడు చూస్తుంటే భవిష్యత్తులో గ్లోబల్ ఏఐ మ్యాప్‌లో హైదరాబాద్ అగ్రస్థానంలో నిలవడం ఖాయంగా కనిపిస్తోంది.

## ప్రకాష్ రాజ్ కు బండ్ల గణేష్ కౌంటర్

**హైదరాబాద్:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై నటుడు ప్రకాష్ రాజ్ విమర్శలు గుప్పించారు. తెలంగాణలో జనసేన పోటీ చేస్తుందన్న పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై ప్రకాష్ రాజ్ సెటైర్లు వేసారు. ఒంటరిగా వస్తున్నావా? పొత్తులతో వస్తున్నావా? క్లారిటీ ఇచ్చి రా' అని ప్రకాష్ రాజ్ ట్వీట్ చేసారు.
ప్రకాష్ రాజ్కు నిర్మాత, నటుడు బండ్ల గణేష్ కౌంటర్ ఇచ్చారు. "ఒరే.. నీకెందుకురా.. ప్రతి దాంట్లో వేలు పెడతావు? నువ్వు తమిళోడివా? తెలుగోడివా? కన్నడోడివా?" "నీ వూరేది? నీ కథేంటి? అందరి విషయాల్లో దూరి హీరోలా ఫీలవ్వకు.""ముందు నీ అడ్రస్ తెలుసుకో.. ఆ తర్వాత ప్రపంచాన్ని మార్చే ప్రయత్నం చెయ్యి" అని ప్రకాష్ రాజ్కు బండ్ల గణేష్ కౌంటర్ ఇచ్చారు..

# రమా నందన పై కేసు నమోదు

**రంగారెడ్డి:** ఇబ్రహీంపట్నంలో ప్రముఖ యూట్యూబర్, మన శంకర వర ప్రసాద్ నటి రమా నందన అలియాస్ నందు కుటుంబంపై కేసు నమోదు అయింది. ముగ్గురిపై కేసు నమోదు!యూకే వీసా రెన్యూవల్ పేరిట రూ.15 లక్షల టోకరా ఇచ్చినట్లు పిర్యాదు. డెస్టినీ కన్సల్టెన్సీ పేరిట వీసా రెన్యూవల్ చేస్తామంటూ నమ్మించి భారీ మోసానికి నిందితులు పాల్పడ్డారు. వెస్ట్ ఇబ్రహీంపట్నం కి చెందిన మామిళ్ళపల్లి శివక్రాంతి కుమార్ అనే బాధితుడి ఫిర్యాదుతో ఉదంతం వెలుగు చూసింది. బాధితుడు యూకే (ఖఖ) లో ఉన్న సమయంలో వీసా గడువు ముగిసిపోతుండటంతో డెస్టినీ కన్సల్టెన్సీ నిర్వాహకులను ఆశ్రయించిన వైనం. ఇండియాకు చెందిన తమ బ్రాంచ్లో డబ్బులు చెల్లిస్తే వీసా ప్రాసెస్ చేస్తామని కేటుగాళ్లు నమ్మబలికారు. నిందితుల మాటలు నమ్మి రూ. 15 లక్షల వరకు బాధితుడు కుమార్ చెల్లించాడు. నెలలు గడుస్తున్నా వీసా రాకపోవడంతో పాటు నిందితులు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో మోసపోయానని గ్రహించాడు.
ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో బాధితుడి ఫిర్యాదు ఆధారంగా నిందితులపై క్రైమ్ నంబర్ 515/2025 కింద కేసు ఇబ్రహీంపట్నం పోలీసులు నమోదు చేసారు. డెస్టినీ కన్సల్టెన్సీ డైరెక్టర్ జాగర్లమూడి మధుకర్, ఆయన భార్య రమానందన మరియు గుంటూరులో ఉండే మధుకర్ తండ్రి పై కేసు నమోదు అయింది. ఈ ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎస్ఐ బి.రాజు వెల్లడించారు. ఈ కన్సల్టెన్సీ ద్వారా ఇంకా చాలా మంది మోసపోయి ఉండే అవకాశం ఉందన్న అనుమానాలు వున్నాయి. మిగిలిన బాధితుల వివరాలను కూడా పోలీసులు సేకరిస్తున్నారు.

# తెలంగాణ ఇవ్వొద్దు అని పార్లమెంట్ లో పెప్పర్ స్ప్రే వాడారు

### 12 ఏళ్ల నుండి నీళ్ల మీద ఒక పాలసీ లేదు

### పవన్ కళ్యాణ్ మీటింగ్ కి పరిమిషన్ ఇస్తే ఏమవుతుంది

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రాని కాంగ్రెస్ ఇచ్చిందని ..బిఆర్ఎస్ తెచ్చిందని చెప్పుకుంటారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బీజేపీ పాత్ర కూడా ఉంది గమనించాలి. తెలంగాణ ఇవ్వొద్దు అని పార్లమెంట్ లో పెప్పర్ స్ప్రే వాడారు. పార్లమెంట్ లో బిల్లు పెట్టినపుడు కేసీఆర్, విజయశాంతి లేరు. బీజేపీ సపోర్ట్ చేసింది కాబట్టే తెలంగాణ వచ్చిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్ రావు అన్నారు. గురువారం ప్రెస్ క్లబ్ లో జరిగిన మీట్ ద ప్రెస్ లో అయన మాట్లాడారు. రాం చందర్ రావు మాట్లాడుతూ పెప్పర్ స్ప్రే కూడా తెలంగాణని ఆపలేదు. పార్లమెంట్ లో తెలంగాణకు బేసరత్ గా సపోర్ట్ చేసింది బీజేపీ. 1200 మంది కి పైగా బలిదానాలతో తెలంగాణ వచ్చింది. 12 ఏళ్ళు అవుతున్న ఇంకా తెలంగాణ ఉద్యమకారులను గుర్తించలేని పరిస్థితి ఉందని అన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత విద్యార్థులకి మనం ఏం చేశాం. తెలంగాణ కోసం పోరాటం చేసిన విద్యార్థుల మీద కేసులు పెట్టారు. కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామని చెపుతున్నారు.. వాటి కోసమా విద్యార్థులు పోరాడింది. నియామకాల విషయంలో బిఆర్ ఎస్, కాంగ్రెస్ విఫలమయ్యాయి. జాబ్ క్యాలెండర్ ఏమైంది. ఏ యూనివర్సిటీ చూసినా పార్ట్ టైమ్ ఉద్యోగస్తులతో నడుపుతున్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్ బకాయిలు రాక 60 మంది చనిపోయారు. మనకి రావాల్సిన నీళ్ల కంటే తక్కువ కి కెసిఆర్ ఒప్పుకున్నారు. 12 ఏళ్ల నుండి నీళ్ల మీద ఒక పాలసీ లేదు. తెలంగాణ ప్రజలకి రావలసిన కృష్ణా వాటర్ ని డీకే శివకుమార్ కి రేవంత్ రెడ్డి బహుమతిగా ఇచ్చారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలు విఫలమయ్యాయని అన్నారు.
13 లక్షల కోట్ల రూపాయల నిధులను కేంద్రం తెలంగాణ కు ఇచ్చింది.. బిఆర్ ఎస్, కాంగ్రెస్ కి అవకాశం ఇచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కార్ కి అవకాశం ఇవ్వాలని తెలంగాణ ప్రజలు చూస్తున్నారు. తెలంగాణలో బీజేపీ రాజకీయ శక్తిగా ఎదిగింది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో మాకు అనుకూలంగా ఫలితాలు వచ్చాయి. మోదీ సభ కి నేను ఊహించిన దానికంటే ఎక్కువ ప్రజలు వచ్చారు. రైతుల కోసం బీజేపీ భరోసా తో పోరాటం చేసింది. త్వరలో ఫీజ్ రీయంబర్స్ మెంట్ పై పోరాటం చేస్తాం. ఉత్తర తెలంగాణలో అన్ని కార్పొరేషన్ లల్లో మేమే సింగిల్ మెజారిటీ పార్టీ గా మేం ఉన్నాం. ప్రజల్లో బీఆర్ ఎస్ లేదు.. బిఆర్ ఎస్ సిట్టింగ్ ఎంఎల్సీ స్థానంలో కూడా ఓడిపోయింది. ఒక్క వార్డ్ మెంబర్ లేని త్రిపురా లో మేము మూడు సార్లు అధికారంలోకి వచ్చాం. ప్రజలు ఊహించని విధంగా బెంగాల్ లో అధికారంలోకి వచ్చాం. తెలంగాణలో మేము అధికారంలోకి వచ్చాం. మేము హిందుత్వం పైనే పోరాటం చేయం..అభివృద్ధి పై పోరాటం చేస్తాం. బీజేపీ ధ్యేయం ప్రజా సంక్షేమం. తెలంగాణ రాజకీయాల్లో మేము సూపర్ హీరో. పవన్ కళ్యాణ్ మీటింగ్ కి పరిమిషన్ ఇస్తే ఏమవుతుందని ప్రశ్నించారు. తెలంగాణ సెంటిమెంట్ ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా ఎప్పుడు మాట్లాడలేదు. తెలంగాణ ను వ్యతిరేకించిన ఎంఐఎం ని దగ్గరకి తీసుకున్నారు. తెలంగాణను వ్యతిరేకించిన వారిని తీసుకొచ్చి మంత్రి పదవులు ఇచ్చింది బిఆర్ఎస్. ఆంధ్రప్రదేశ్ లో బిఆర్ఎస్ ఆఫీస్ పెట్టలేదా. తెలంగాణ ప్రజల డబ్బులను పంజాబ్ లో కెసిఆర్ పంచలేదా. లక్ష నాగళ్లతో రామోజీ ఫిలిం సిటీని దున్నుతాం అని కెసిఆర్ అన్నారని అయన గుర్తు చేసారు.

# ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ కీర్తి పతాకం రెపరెపలు

**అమరావతి:** ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పర్యావరణ పురస్కారంగా గుర్తింపు పొందిన 'ఫుడ్ ప్లానెట్ ప్రైజ్--2026' ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం (ఏపీసీఎన్ఎఫ్)కు లభించడం రాష్ట్రానికే కాక దేశానికీ గర్వకారణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ అరుదైన అంతర్జాతీయ గుర్తింపుతో ప్రకృతి వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, రాష్ట్ర ప్రభుత్వం చూపిన చిత్తశుద్ధి, రైతులు, గ్రామీణ మహిళల అంకితభావంతో కూడిన కృషికి ప్రపంచ వేదికపై లభించిన గౌరవమే ఈ పురస్కారమని మంత్రి వివరించారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు, గ్రామీణ మహిళలు, ప్రకృతి వ్యవసాయ ఉద్యమానికి అంకితభావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. కర్ట్ బర్గ్‌ఫోర్స్ ఫౌండేషన్ జూన్ 2న స్వీడన్‌లోని బస్తాద్ నగరంలో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్, రైతు సాధికార సంస్థ (ఆర్వైఎస్ఎస్) కార్యనిర్వాహణ అధికారి తల్లం విజయ్ కుమార్ పాల్గొని ఈ అవార్డును స్వీకరించారు. ప్రపంచ ఆహార వ్యవస్థలో పర్యావరణ అనుకూల మార్పులకు దోహదపడుతున్న వినూత్న కార్యక్రమాలను గుర్తించి ఈ పురస్కారం అందజేసారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశంలో దశాబ్దం క్రితం ప్రారంభమైన ప్రకృతి వ్యవసాయ ఉద్యమం నేడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన అతిపెద్ద వ్యవసాయ పర్యావరణ కార్యక్రమాలలో ఒకటిగా ఎదిగిందని మంత్రి అన్నారు. ప్రకృతి సిద్ధాంతాలకు అనుగుణంగా వ్యవసాయ విధానాలను అమలు చేయడం ద్వారా వాతావరణ మార్పులు, పర్యావరణ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని ఏపీసీఎన్ఎఫ్ నిరూపించిందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం రైతులకు అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయాన్ని అందించడమే కాకుండా నేల సారాన్ని పెంపొందించడం, జీవవైవిధ్యాన్ని పరిరక్షించడం, రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించడం వంటి ప్రయోజనాలను అందిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ నమూనా దేశంలోని 21 రాష్ట్రాలతో పాటు శ్రీలంక, జాంబియా దేశాల్లోనూ అమలవుతుండటం ఆంధ్రప్రదేశ్ రూపొందించిన విధానం ప్రపంచవ్యాప్తంగా ఆచరణీయమని నిరూపిస్తోందని ఆయన చెప్పారు. ముఖ్యంగా మహిళల నాయకత్వం ఈ ఉద్యమ విజయానికి ప్రధాన బలంగా నిలిచిందని వివరించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులైన గ్రామీణ మహిళలు కుటుంబ స్థాయిలో ఆలోచనా విధానంలో మార్పు తీసుకువచ్చి రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు నడిపిస్తున్న 10 వేల మందికిపైగా కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు (సీఆర్పీ) సేవలు అభినందనీయమని తెలిపారు.

## దొంగ సొత్తుతో ఎన్జీవో వ్యవహారం

**వికారాబాద్ పెన్ పవర్:** తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసి దొంగ తనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగను వికారాబాద్ పోలీసులు అరెస్టు చేసారు. అంతరాష్ట్ర దొంగ వికాస్ సింగ్ ను మీడియా ముందు ప్రవేశపెట్టి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా వివరాలను వెల్లడించారు. గత నెల 5న వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మణికంఠ నగర్ లోని ఓ ఇంట్లో చొరబడి ఒకటిన్నర తులాల బంగారం, 2,10000ల నగదు దొంగతనం జరిగింది. వికారాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాల్లో పరిశీలించి చూస్తే కరడు గట్టిన వికాస్ సింగ్ ను గుర్తించి రైల్వే స్టేషన్ లో అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. అదుపులోకి తీసుకున్న వికాస్ సింగ్ ను విచారించగా విస్మయానికి గురయ్యే విషయాలు వెలుగులోకి వచక్చాయి. నిందితుడు 16సంవత్సరాల వయస్సు నుంచే నేర జీవితాన్ని ప్రారంభించడు. గతంలో సంగారెడ్డి, బొల్లారం ప్రాంతాల్లో 34కేసులు నమొదై జైలు శిక్ష అనుభవించాడు. జైలు నుంచి తిరిగి వచ్చిన వికాస్ మారకపోగా వికారాబాద్ జిల్లా, సైబరాబాద్, మల్కాజిగిరి పరిధిలో మరో 27రాత్రి పూట దొంగతనాలకు పాల్పడినట్లు ఎస్పీ వెల్లడించారు. వికాస్ సింగ్ దొంగతనం చేసిన సొత్తు విక్రయించి జల్సాలకే కాకుండా హెల్పింగ్ హ్యాండ్స్ పేరుతో ఎన్జీవో ను ప్రారంభించాడు. వికాస్ సింగ్ ను దొంగ తనాలకు ఉసిగొల్పిన యుపికి చెందిన బంగారు నగలు వ్యాపారులు శ్యామ్ మోసెస్, సూరజ్ మోహన్, అశోక్ సోనీ, వికాస్ అగ్రహారి లగా గుర్తించారు. దొంగ వికాస్ సింగ్ ను దొంగ తనాలకు ఉసిగొల్పి బంగారు నగలు వ్యాపారులు ఓ తుపాకీ సమకూర్చారు. వికాస్ సింగ్ వద్ద నుంచి బంగారం తోపాటు ఒక తుపాకీ స్వాధీనం చేసుకున్నారు. వికాస్ సింగ్ ను దొంగ తనాలకు ప్రోత్సాహించిన వ్యాపారులు పై చట్టపరమైన కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ స్నేహ మెహ్రా చెప్పారు.

## ప్రో. నాగేశ్వర్ పై రాద్దంతం తగదు

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రొఫెసర్ నాగేశ్వర్ విశ్లేషణలపై కక్షపూరిత దాడిని ఖండిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశంలో జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ లు కోదండరాం, అద్దంకి దయాకర్, సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివ రావు తదితరులు పాల్గొన్నారు.పలువురు వక్తలు మాట్లాడుతూ సినిమాల్లో వేషాలు మార్చినట్లుగా పవన్ కళ్యాణ్ మాటలు మారుస్తున్నాడు. ఎర్ర కండువా వేశాడు.. చేగువేరా బొమ్మ పెట్టుకున్నాడు. ఇప్పుడు ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదు. సిద్ధతంతం మార్చుకొని ఇప్పుడు సనాతన ధర్మం అంటున్నాడు. రాజకీయ పార్టీ కట్టిన వ్యక్తినీ ఇక్కడికి రా వద్దని ఎవరైనా అన్నారా. ఉన్న సోర్సు ప్రకారం నాగేశ్వర్ మాట్లాడారు.అభ్యంతరం రావడంతో తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారు. అయినా ఈ విషయంలో రాద్ధాంతం చేయడం కరెక్ట్ కాదు. పవన్ కళ్యాణ్ కు తెలంగాణపై ప్రేమ బంధం లేదా ఇక్కడ రాజకీయాలను అస్తిరం చేయాలి అని ఆలోచిస్తున్నాడా తెలియడం లేదు. ప్రజాస్వామ్యవాదిగా ప్రగతి శీలవాదిగా నాగేశ్వర్ అందరిలోపాలను ఎత్తిచూపుతారు. లెఫ్ట్ పార్టీలు తప్పు చేసిన విశ్లేషణ చేస్తారని అన్నారు.

## జైలులో బాల్క సుమన్ ను పరామర్శించిన కేటీఆర్

**హైదరాబాద్ పెన్ పవర్:**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం నాడు ములాకత్లో భాగంగా చంచల్గూడ జైలుకు చేరుకున్నారు. జైలులో వున్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ను పరామర్శించారు. కేటీఆర్ వెంట ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, సుధీర్ రెడ్డి తదితరులున్నారు. ?? బాల్క సుమన్ అరెస్ట్ వ్యవహారంపై బీఆర్ఎస్ నేతలు ఆరా తీసారు. జైలులో బాల్క సుమన్తో కేటీఆర్ భేటీ అయ్యారు. బాల్క సుమన్కు బీఆర్ఎస్ పార్టీ సంఘీభావాన్ని కేటీఆర్ తెలిపారు. చంచల్గూడ జైలు వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సందడి నెలకొంది.

## మియాపూర్ న్యూ కాలనీ వద్ద ఆక్రమణల తొలగింపు

**రంగారెడ్డి: పెన్ పవర్:** మియాపూర్ న్యూ కాలనీ దగ్గర ఆక్రమణలను సీఎంసీ అధికారులు తొలగించారు. రోడ్డు పక్కనే ఉన్న పర్నిచర్ షాప్ లను,గుడిసేలను తోలగించారు. ఎటువంటి ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా భారీ పోలీస్ బందోబస్తు మధ్య ఆక్రమణలను తోలగించారు. తమకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా షాపులను తోలగించడం ఏంటని పర్నిచర్ షాప్ నిర్వహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల మియాపూర్ లో పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. శంకుస్థాపన కార్యక్రమాలు సభ కోసం రోడ్డు పక్కనే ఉన్న పర్నిచర్ షాప్స్ ను తోలగిస్తున్నట్లు సమాచారం ప్రభుత్వ స్థలంలో రోడ్డు ఆక్రమణలను గుర్తించి తోలగిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## తెలంగాణ ఎవరు జాగీర్

**హైదరాబాద్, జూన్ 4 పెన్ పవర్:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించి పుష్కరం పూర్తయింది. అయినా ఇప్పటికీ తెలంగాణ అంశం, ఉద్యమం, సెంటిమెంట్ ప్రజల్లో రగులుతూనే ఉంది. రాజకీయ నేతలు దానిని రగిలిస్తూనే ఉన్నారు. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, తెలంగాణ కాంగ్రెస్ నేతల మధ్య జరుగుతున్న మాటల యుద్ధంతో తెలంగాణ అంశం మరోమారు తెరపైకి వచ్చింది. రాష్ట్రం 12 ఏళ్లు గడిచినా, ఆ అస్తిత్వం ఇప్పటికీ రాజకీయ యుద్ధభూమిగా మారుతోంది. ఇటీవలి పవన్ కళ్యాణ్--పొన్నం ప్రభాకర్ వాగ్వాదం ఈ వాస్తవాన్ని మ
రోసారి బయటపెట్టింది. తెలంగాణ ఏర్పాటు దినోత్సవం సమయంలో హైదరాబాద్‌లో 'నవనిర్మాణ సభ' నిర్వహించాలని పవన్ కళ్యాణ్ ప్రకటించగా, మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. "తెలంగాణ మీ అయ్య జాగీరా?" అని పవన్ ప్రశ్నించిన దానికి "అవును, మా అయ్య జాగీరే" అన్న తీరుగా వచ్చిన సమాధానాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి.ఉద్యమం నుంచి జాగీరు మనస్తత్వం వరకుదశాబ్దాల పోరాటం, విద్యార్థుల త్యాగాలు, యువకుల ఆత్మాహుతులు, లక్షలాది మంది ప్రజల ఉద్యమ ఉత్సాహం.. ఇవన్నీ తెలంగాణను కేవలం ఒక భౌగోళిక ప్రాంతంగా కాకుండా ఆత్మగౌరవ చిహ్నంగా నిలిపాయి. 2014లో రాష్ట్రం ఏర్పడినప్పుడు "మా రాష్ట్రం, మా సంపద, మా నిర్ణయాలు" అన్న నినాదం ప్రజల హృదయాల్లో గాఢంగా నాటుకుంది. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొంతమంది నాయకులు ఆ స్ఫూర్తిని తమ కుటుంబం, తమ పార్టీ లేదా తమ ప్రాంతీయ ఆధిపత్యానికి పరిమితం చేస్తున్నారు. "ఇది మా అయ్య జాగీరు" అన్న మాటలు ఆ ఫ్యూడల్ భావనను స్పష్టంగా బయటపెడుతున్నాయి. ఉద్యమ కాలంలో అణచివేతను ఎదిరించిన వారే ఇప్పుడు తమను తాము "యజమానులు"గా చూసుకోవడం బాధాకరం.తెలంగాణపై మూడు ముఖ్యమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల సొత్తా? పార్టీలదా..?, బయటివారిదా? అంటే ఇది ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదు, ఎవరి కుటుంబ వ్యాపారం కాదు.ఏదైనా ఒక రాజకీయ పార్టీ లేదా కుటుంబం యాజమాన్యంలో ఉందా?ఎవరి ఆధిపత్యంలోనూ ఉండకూడదు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, రాష్ట్రం ప్రజల సార్వభౌమత్వానికి లోబడి ఉండాలి.

**రాజకీయం చేయడం తప్పా?**

భారత రాజ్యాంగం ప్రకారం ఏ భారతీయ పౌరుడికైనా దేశంలో ఎక్కడైనా రాజకీయ కార్యకలాపాలు చేసే స్వేచ్ఛ ఉంది. కానీ ఆ కార్యకలాపాలు స్థానిక భావాలను గౌరవించి, ఉద్యమ త్యాగాలను అవమానించకుండా జరగాలి. "వలసదారులు" అన్న మాటను రాజకీయ ఆయుధంగా ఉపయోగించడం కూడా ప్రమాదకరం. పవన్ కళ్యాణ్ గతంలో తెలంగాణ ఏర్పాటుపై చేసిన కొన్ని వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల భావాలను గాయపరిచాయన్న విమర్శలు ఉన్నాయి. అదే సమయంలో, స్థానిక నాయకులు "ఇది మా జాగీరు" అని చెప్పడం ఆ గాయాలను మరింత లోతు చేస్తోంది. రెండు వైపులా ఉన్న ఈ ధోరణి తెలుగు రాష్ట్రాల మధ్య సహజీవనానికి మంచిది కాదు.తెలంగాణ ఉద్యమం అణచివేతకు వ్యతిరేకంగా పుట్టింది. ఆ ఉద్యమ స్ఫూర్తి ఇప్పుడు కొందరి రాజకీయ ఆధిపత్యం మరియు వ్యక్తిగత స్వార్థాలకు బలి అవుతోంది. "జాగీరు" మనస్తత్వం రాజకీయాలను కుటుంబ ఆస్తిగా మార్చేస్తుంది. ఇది దీర్ఘకాలికంగా ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తుంది. నిజమైన అభివృద్ధి కావాలంటే తెలంగాణను ఎవరి యాజమాన్యంగా కాకుండా, అందరి హక్కుగా చూడాలి. నాయకులు యజమానులుగా కాకుండా సేవకులుగా పని చేయాలి. బయటి నాయకులైనా, స్థానికులైనా వారి పనితనం, వారి విధానాలు, వారి నిబద్ధత ఆధారంగానే ప్రజలు నిర్ణయం తీసుకోవాలి.తెలంగాణ ప్రజలు దశాబ్దాల త్యాగాలతో సాధించిన ఆత్మగౌరవం ఇప్పుడు రాజకీయ లాభాల కోసం బలిపశువు కాకూడదు. ఈ "జాగీరు" వివాదం ఒక సంకేతం మాత్రమే. ఇది రాజకీయ వ్యవస్థలో ఇంకా ఉన్న ఫ్యూడల్ మనస్తత్వానికి అద్దం పడుతోంది తెలంగాణ ముమ్మాటీకి ఇక్కడి ప్రజలదే. మిగతా అన్నీ కేవలం రాజకీయ భ్రమలు మాత్రమే.

## క్రీడలను ప్రోత్సహిద్దాం.. మంచి విద్యార్థులను తయారు చేద్దాం

**రంగారెడ్డి: పెన్ పవర్:** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎల్బీ నగర్ లో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ -2026 ముగింపు ఉత్సవాల్లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ తో చేసిన గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకాలంలో పొద్దున్నుంచి రాత్రి దాకా చదువు తప్ప ఇంకోటి లేదు. అదొక్కటే సరిపోదు, సంపూర్ణత్వం ఇవ్వదు. విద్యార్థికి తనకాళ్ళ మీద తను నిలబడేలా విద్య ఉండాలి తప్ప.. మార్కులే పరమావధి కాకూడదు. అన్నిటినీ తట్టుకొని నిలబడే మానసిక స్థైర్యం అందించేవి క్రీడలు. ప్రభుత్వంతో పాటు అనేక మంది క్రీడాభిమానులు కలిసి ఈ క్యాంప్ నిర్వహించారు. కోచింగ్ ఇచ్చిన టీచర్లకు, ఓపికగా తీసుకువచ్చిన తల్లిదండ్రులకు, నిర్వాహకులకు, అధికారులకు నా హృదయపూర్వక అభినందనలు. మనం కనకూడని వినకూడని అనేక రుగ్మతలు వెంటాడుతున్నాయి..




వాటి నుంచి దూరం చేయగలిగిన సత్తా క్రీడలకు ఉంది. క్రీడలను ప్రోత్సహిద్దాం మంచి విద్యార్థులను తయారు చేద్దామని అన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఖజానా ఖాళీ... ప్రతి నెలా దాదాపు రూ.18 వేల నుంచి 20 వేల కోట్ల ఖర్చు..

**హైదరాబాద్, జూన్ 4 పెన్ పవర్:**
కాంగ్రెస్ సర్కార్.. తెలంగాణ బండిని నడపలేక దిక్కులు చూస్తోందా? ఏం చేయాలో తోచక ప్రభుత్వ పెద్దలు తలలు పట్టుకుంటున్నారా? తెలంగాణ సర్కార్‌కు ఆర్థిక కష్టాలు కొత్త తలనొప్పులు తెస్తున్నాయా? నిధుల లేమితో అభివృద్ధికి అడ్డంకులు ఏర్పడుతున్నాయా? అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఏకంగా ఆర్థిక శాఖ మంత్రే ఎమ్మెల్యేలతో ఇటీవల చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఆర్థిక పరిపుష్టికి ఇంకా సమయం పడుతుందని..అప్పటిదాకా కొత్తగా నిధులు ఇవ్వలేమంటూ ఏకంగా ఆర్థిక మంత్రే చేతులెత్తేయడం ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. ఇలా అయితే ఇక ప్రజల్లోకి వెళ్లేది ఎలా అంటూ ఆందోళన చెందుతున్నారట అధికార పార్టీ ఎమ్మెల్యేలు.తెలంగాణ సర్కార్ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు దిగజారుతోంది. అవును. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఇచ్చిన రిపోర్ట్ ఇదే స్పష్టం చేస్తోంది. లోటు బడ్జెట్‌తో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నట్లు కాగ్ స్పష్టం చేసింది. హామీల అమలుకు ఆర్థిక స్థితి అడ్డంకిగా మారుతోంది. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇస్తే..వాటిని అమలు చేయడం ఇప్పుడు సర్కార్‌కు సవాల్‌గా మారింది. బడ్జెట్ అంచనాలకు..వాస్తవాలకు పొంతన లేని పరిస్థితి. ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వానికి 100 రూపాయలు ఆదాయం వస్తే దాదాపు 108 రూపాయలు ఖర్చు అవుతుంది. దీని కోసం ప్రతినెల అప్పులు చేయాల్సి వస్తోంది. దీంతో కేవలం రెండున్నర ఏళ్లలోనే 4.14 లక్షల కోట్ల అప్పులను తెచ్చింది సర్కార్. గతంలో ఉన్న అప్పులకు..అసలు, వడ్డీలు కట్టలేక నడ్డి విరుగుతుంటే..మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్లుగా కొత్తగా అవుతున్న లక్షల కోట్ల అప్పులు రేవంత్ ప్రభుత్వానికి గుదిబండగా మారాయి.అటు సంక్షేమాన్ని.. ఇటు అభివృద్ధిని పరుగులు పెట్టించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరాటపడుతుంటే..రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మాత్రం అగమ్యగోచరంగా మారుతోంది. దీంతో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు...కొత్త కొత్త పనులు, ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేస్తూ సర్కార్ ముందుకెళ్తోంది. వాస్తవంగా ప్రతి నెల జీతాలు, పెన్షన్లు, అసలు, వడ్డీల చెల్లింపు, ఉద్యోగుల పెండింగ్ బకాయిలు, ఇతర చెల్లింపులు అన్ని దాదాపు 18 వేల నుంచి 20 వేల కోట్ల వరకు ఖర్చవుతుంది. కానీ వాస్తవ రాబడి మాత్రం కేవలం 16 నుంచి 18 వేల కోట్లలోపే ఉంటుంది. అంటే దాదాపు ప్రతి నెల సగటున
రూ.2,250 కోట్ల లోటు సర్కార్ కు సవాల్ గా మారుతోంది. ప్రభుత్వం శక్తికి మించి కార్యక్రమాల అమలుకు, కొత్త అభివృద్ధి పనులను చేపట్టడం.. ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికి నిచ్చెన వేసిందన్నట్లుగా తయారైంది పరిస్థితి.ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో వివిధ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై భట్టి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆరు నెలలకో, సంవత్సరానికో పరిస్థితి కుదుట పడుతుందని భట్టి తేల్చి చెప్పడంతో ఎమ్మెల్యేల గొంతులో పచ్చి వెలక్కాయ పడ్డట్లయింది. ప్రభుత్వం ఎప్పుడు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతుందో? ఖజానా ఎప్పుడు కళకళలాడుతుందో? అప్పులు తీసుకునే అవసరం తగ్గుతుందో లేదో అనేది చూడాలి.

# జూన్ 15 డెడ్ లైన్...

**హైదరాబాద్, జూన్ 4 పెన్ పవర్:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూటు మార్చారు. ఇప్పటి వరకూ కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉన్న బీజేపీ పట్ల మెతక వైఖరిని రేవంత్ అవలంబిస్తున్నారన్న అభిప్రాయం ఉండేది. కానీ రానున్న ఏ ఎన్నికల్లోనైనా బీజేపీ తనకు ప్రధాన ప్రత్యర్థిగా భావించిన రేవంత్ రెడ్డి ఆ పార్టీ విషయంలో దూకుడుగా వెళ్లాలని నిర్ణయించినట్లు కనపడుతుంది. రాష్ట్ర నేతలనే తన టార్గెట్ చేసినా నేరుగా కేంద్ర ప్రభుత్వాన్ని తాకేలా రేవంత్ రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఒకింత రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. దీంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించడం కూడా హాట్ టాపిక్ గా మారిందని రాజకీయ విశ్లేషకులు సయితం అభిప్రాయపడుతున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాలో బీజేపీ నేతలకు హెచ్చరిక జారీ చేశారు. పోలవరం కోసం ఏడు తెలంగాణ మండలాలను ఆంధ్రప్రదేశ్ లో కలిపారని, తుమ్మిడిహెట్టి కోసం మహారాష్ట్ర భూములను రెండు వేల ఎకరాలు ఇవ్వలేరా అంటూ మహారాష్ట్రలో ఉన్న బీజేపీ సర్కార్ ను రేవంత్ రెడ్డి నిలదీశారు. ఎన్ని లేఖలు రాసినా మహారాష్ట్ర సీఎం స్పందించడం లేదంటూ తప్పంతా బీజేపీదేనంటూ ఆ పార్టీపై విరుచుకుపడ్డారు. తమ ప్రభుత్వం రాష్ట్రం నుంచి డెబ్బయి ఐదు లక్షల క్వింటాళ్ల వడ్లు కొంటున్నామని, ఆ ధాన్యాన్ని కేంద్రం తీసుకోవాలని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరొక డిమాండ్ కేంద్ర ప్రభుత్వానికి విధించారు.అంతే కాదు సత్రంలో పెట్టే భోజనానికి..నెల్లూరు పెద్దారెడ్డి రికమండేషన్ అవసరం లేదన్నారు. రాష్ట్రంకొనే పంటను కేంద్రం తీసుకునేలా..కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పంటను కేంద్రం తీసుకోకపోతే జూన్ 15 తర్వాత బీజేపీ ఆఫీసు దగ్గరే తేల్చుకుంటామని రేవంత్ హెచ్చరించారు. అక్కడికే ధాన్యాన్ని తీసుకు వచ్చి పారబోస్తామని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. అంతే కాదు కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకోకపోతే రాష్ట్రంలో తిరగలేని పరిస్థితి వస్తుందన్నారు. వడ్లు, జొన్నలు, మొక్కజొన్న కొనాల్సిందనని, జూన్ 15 తర్వాత కార్యాచరణ ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించడంతో రేవంత్ రూటు మార్చినట్లు కనపడుతుంది.

## ఫ్యూచర్ సిటీ ఎకరానికి 1.24 కోట్ల పరిహారం

**హైదరాబాద్, జూన్ 4 పెన్ పవర్:**
తెలంగాణలోని అర్బన్ రీజియన్లలో భూముల ధరలు విపరీతంగా పెరగడంతో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల భూసేకరణ కోసం ప్రభుత్వం రికార్డు స్థాయి పరిహారం చెల్లిస్తోంది. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమీపంలోని కొంగర ఖుర్ద్, కొంగర కలాన్ గ్రామాల్లో ఫ్యూచర్ సిటీకి అనుసంధానంగా నిర్మించే గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే కోసం ఎకరాకు గరిష్టంగా రూ.1.24 కోట్ల భారీ పరిహారాన్ని ప్రభుత్వం చెల్లించింది. రూ.4,600 కోట్లతో ప్రతిపాదించిన 300 అడుగుల ఈ రహదారి కోసం రెండు దశల్లో మొత్తం 1,500 ఎకరాలను సేకరిస్తున్నారు.తెలంగాణ రాజధాని పరిసర ప్రాంతాలలో, ముఖ్యంగా కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో భూముల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇటీవల రాయదుర్గం ఏరియాలో ప్రభుత్వం నిర్వహించిన వేలంలో ఎకరాకు రికార్డు స్థాయిలో రూ.204 కోట్లు పలికింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల కోసం రైతుల నుంచి భూములను సేకరించడం పెద్ద సవాలుగా మారింది. దీంతో భూసేకరణ ప్రక్రియ సజావుగా.. ఎలాంటి వివాదాలు లేకుండా సాగడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రికార్డు స్థాయి పరిహారం చెల్లించాల్సి వస్తోంది. తాజాగా ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీకి అనుసంధానంగా ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన కొందరు రైతులకు ప్రభుత్వం రికార్డు స్థాయిలో పరిహారం అందించింది. ఎకరాకు ఏకంగా రూ.1.24 కోట్ల చొప్పున భారీ పరిహారాన్ని అందజేసింది.రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు ఆనుకుని, ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న



కొంగర కలాన్, కొంగర ఖుర్ద్ గ్రామాల్లో ప్రస్తుతం బహిరంగ మార్కెట్ ధర ఎకరాకు రూ.8 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు పలుకుతోంది. ఈ ప్రాంతంలో ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం కోసం 15 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది. మార్కెట్ రేట్లు భారీగా ఉండటంతో జిల్లా యంత్రాంగం రైతులతో పలుమార్లు చర్చలు జరిపింది. చివరకు కుదిరిన ఒప్పందం ప్రకారం ఎకరాకు రూ.1.24 కోట్ల రికార్డు స్థాయి పరిహారాన్ని చెల్లించి భూములను స్వాధీనం చేసుకున్నట్లు రంగారెడ్డి జిల్లా ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. ఎక్స్‌ప్రెస్‌వే వెళ్లే మార్గంలోని ఇతర లొకేషన్లను బట్టి రైతులకు ఎకరాకు రూ.30 లక్షల నుంచి రూ.98 లక్షల వరకు అందజేశారు. మారుమూల ప్రాంతాల్లో మాత్రం ఎకరాకు రూ.15 లక్షల చొప్పున చెల్లిస్తున్నారు.కాగా, రావిర్యాల్ ఓఆర్ఆర్ నుంచి మీర్‌ఖాన్‌పేట్ మీదుగా ఆమన్‌గల్ వరకు రెండు విడతల్లో దాదాపు రూ.4600 కోట్ల అంచనా వ్యయంతో 300 అడుగుల వెడల్పైన గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు కోసం మొత్తం 1500 ఎకరాల భూమి అవసరం కానుంది. ఫేజ్-1 కింద 447 ఎకరాల భూసేకరణ ఇప్పటికే పూర్తయింది. ఫేజ్-2 కింద మరో 558 ఎకరాల భూసేకరణ ప్రక్రియ ప్రస్తుతం వేగంగా సాగుతోంది. ఈ భారీ ఎక్స్‌ప్రెస్‌వే రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూర్, కడ్తాల్, ఆమన్‌గల్ మండలాల గుండా వెళ్తుంది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన మొత్తం 1500 ఎకరాల భూమిలో దాదాపు 300 ఎకరాలు అటవీ భూమి కాగా.. మరో 200 ఎకరాలు తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ రహదారి అందుబాటులోకి వస్తే ఫ్యూచర్ సిటీకి రవాణా కనెక్టివిటీ మరింత అద్భుతంగా మారనుంది.


# కొడాలి అర్జున్ ఎంట్రీ....

**మచిలీపట్టణం, జూన్ 4, పెన్ పవర్:** మాజీ మంత్రి కొడాలి నాని రాజకీయ వారసుడిపై క్లారిటీ వచ్చేసింది. మాజీ మంత్రి పేర్ని నాని కొడాలి నాని రాజకీయ వరసుడు ఎవరో చెప్పేశారు.. 2034 ఎన్నికల్లో కొడాలి అర్జున్ గుడివాడ నుంచి బరిలో ఉంటాడని ప్రకటించారు. కొడాలి నానితో కలిసి అర్జున్ గుడివాడలో సర్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంలో పేర్నినాని కీలక ప్రకటన చేశారు.గుడివాడ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం జరిగింది.. మాజీ మంత్రి కొడాలి నాని రాజకీయ వారసత్వంపై కీలక ప్రకటన వచ్చేసింది. కొడాలి నాని రాజకీయ వారసుడు ఎవరో మాజీ మంత్రి కొడాలి నాని ప్రకటించారు. గుడివాడ లింగవరంలోని కె కన్వెన్షన్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)పై వైఎస్సార్‌సీపీ నేతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రులు కొడాలి నాని, పేర్ని నానిలతో పాటుగా వైఎస్సార్‌సీపీ ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ వేదికపై నుంచి మాజీ మంత్రి పేర్ని నాని కొడాలి నాని రాజకీయ వారసుడు కొడాలి అర్జునరావు అంటూ ప్రకటించారు. కొడాలి అర్జున్ 2034 ఎన్నికల్లో పోటీచేస్తారని పేర్ని నాని తెలిపారు.కొడాలి అర్జున్ నాని సోదరుడి కుమారుడు.. కొంతకాలంగా గుడివాడ వైఎస్సార్‌సీపీలో యాక్టివ్ అయ్యారు. గుడివాడలో సర్‌పై నిర్వహించిన సదస్సుకు అర్జున్ వచ్చారు.. వేదికపై మాజీ మంత్రులు, పార్టీ నేతల మధ్య కూర్చున్నారు. అర్జున్ 2034 ఎన్నికల్లో పోటీచేస్తారని ప్రకటించడంతో.. 2029 ఎన్నికల్లో కొడాలి నాని ఎన్నికల బరిలో ఉంటారనే క్లారిటీ వచ్చింది. కొడాలి నానికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.. కానీ తన సోదరుడి కుమారుడు అర్జున్‌ను రాజకీయ వారసుడిగా ప్రకటించారు. గతంలో కూడా పలు సందర్భాల్లో కొడాలి నాని తన రాజకీయ వారసత్వం గురించి ప్రకటనలు చేశారు. 2024 ఎన్నికల సమయంలో కూడా కొడాలి నాని సోదరుడి కుమారుడు అర్జున్ తన రాజకీయ వారసుడని ప్రకటించిన సంగతి తెలిసిందే. తనకు 2024 ఎన్నికలే చివరివి అని చెప్పారు. 2029 ఎన్నికల్లో తాను పోటీచేయనని.. తన వయసు గురించి ప్రస్తావించారు. 2029 ఎన్నికల సమయానికి తనకు 58 ఏళ్లు వస్తాయని.. తాను ఆ వయసులో మళ్లీ ఎన్నికల్లో పోటీచేయలేనని చెప్పుకొచ్చారు. తన కుటుంబం నుంచి ఎవరూ రాజకీయాల్లోకి రారని.. తన ఇద్దరు కుమార్తెలకు రాజకీయాల్లోకి రావాలనే ఆసక్తి లేదన్నారు. తన తమ్ముడి కుమారుడు రాజకీయాల్లోకి వస్తారని చెప్పారు. ఇప్పుడు మాజీ మంత్రి పేర్ని నాని ప్రకటనతో కొడాలి అర్జున్ పొలిటికల్ ఎంట్రీ ఖాయమైందనే చర్చ జరుగుతోంది.మరోవైపు గుడివాడలో జరిగిన సర్ సదస్సులో మాజీ మంత్రి పేర్ని నాని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో గుడివాడ, గన్నవరం సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు లేవని టీడీపీలో చర్చ జరుగుతోందన్నారు. సర్ విషయంలో వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సర్ కారణంగా తమిళనాడులో స్టాలిన్, పశ్చిమ బెంగాల్‌లో మమత బెనర్జీ ఓడిపోయారన్నారు మాజీ మంత్రి కొడాలి నాని. వారు పోటీచేసిన నియోజకవర్గాల్లో ఓట్లు తొలగించడంతోనే ఇలా జరిగిందని చెప్పుకొచ్చారు. సర్ విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.

# లోకల్ బాడీ ఎన్నికలకు కమిటీ

**విజయవాడ, జూన్ 4, పెన్ పవర్:** ఏపీలో ఒక రకమైన అనుమానం ఉండేది. కూటమి ప్రభుత్వం ఎన్నాళ్లు నడుస్తుందో చెప్పలేం అన్నవారు ఎక్కువగా ఉండేవారు ఎన్నికల సమయంలో. ఎందుకంటే చాలా రాజకీయ పార్టీల మధ్య పొత్తు కొద్ది రోజులకే విచ్ఛిన్నం అవుతూ వచ్చింది. అలాగే ఏపీలో కూటమిలోని టిడిపి, జనసేన మధ్య విభేదాలు వస్తాయని ఎక్కువ మంది ఆశించారు. కానీ వారి ఆశలు తీరలేదు. గత రెండేళ్లుగా రెండు పార్టీల మధ్య బంధం పెరుగుతుందే తప్ప తగ్గేదిగా కనిపించడం లేదు. అయితే క్షేత్రస్థాయిలో క్యాడర్ మధ్య మాత్రం విభేదాలు ఉన్నాయి. ఆ విషయం ఇరుపార్టీల అధినేతలకు తెలుసు. అయితే విభేదాలు ఎంత ఉన్నాయో అంతకుమించి ప్రచారం చేస్తోంది వైసీపీ సోషల్ మీడియా. ఏదైనా పరిణామం జరిగితే చాలు సోషల్ మీడియాను నింపేస్తోంది. కానీ వారి మధ్య ఎటువంటి అరమరికలు లేకుండా సజావుగా కొనసాగుతోంది పొత్తు. అయితే ఎంత పొత్తు ఉన్న ఓట్ల బదలాయింపు జరిగితేనే.. దానికి సరైన ఫలితం వస్తుంది. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఇదే మాదిరిగా సత్ఫలితం చూసింది కూటమి. అయితే మరోసారి అటువంటి ఫలితాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో చూడాలని భావిస్తున్నారు సీఎం చంద్రబాబు.ఏపీలో స్థానిక సంస్థలకు సంబంధించి పాలకవర్గాల గడువు ముగిసింది. ప్రత్యేక అధికారుల పాలన నడుస్తోంది. త్వరలో ఎన్నికలకు వెళ్లేందుకు సన్నాహాలు చేస్తోంది ప్రభుత్వం. అయితే చంద్రబాబు జరుపుతున్న ఈ జాప్యం వెనుక చాలా రకాల వ్యూహాలు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా స్థానిక సంస్థల్లో సైతం కూటమి పార్టీల మధ్య ఓట్ల బదలాయింపు జరగాలన్నది చంద్రబాబు ప్రణాళిక. అందుకు ఆయన ఒక వ్యూహం రూపొందించారు. నియోజకవర్గ, మండల స్థాయిలో ఎన్డీఏ సమన్వయ కమిటీ సమావేశాలను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈ నెల నాలుగున జరగనున్న ఎన్డీఏ సమావేశంలో ఈ నిర్ణయాన్ని ప్రకటించనున్నారు.సార్వత్రిక ఎన్నికల వరకు పొత్తు ఓకే. కానీ స్థానిక సంస్థల ఎన్నికలు అలా కాదు. అక్కడ స్థానిక పరిస్థితులు విపరీతంగా ప్రభావం చూపుతాయి. నేతలు ఆశావహులుగా ఉంటారు. ఈ క్రమంలో ఎన్నికలు నిర్వహిస్తే కూటమి నేతల మధ్య ఘర్షణతో పాటు వివాదాలు జరుగుతాయి. దీనిని ముందుగానే గ్రహించారు సీఎం చంద్రబాబు. అందుకే కూటమి సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ఏ మండలంలో ఎవరు జడ్పీటిసి గా పోటీ చేయాలి? సర్పంచ్ గా ఎవరికి అవకాశం కల్పించాలి? ఎంపీపీగా ఎవరికి ఛాన్స్ ఇవ్వాలి? ఆశావహుడు ఎప్పుడు నుంచి పనిచేస్తున్నారు? స్థానికంగా బలం ఎంత? ఇలా అన్ని వివరాలను ఆరా తీస్తుంది ఈ కమిటీ. ఒకవేళ బహుముఖ పోటీ ఉంటే సమన్వయం చేసుకొని ముందుకు సాగుతుంది. అప్పుడే ఓట్ల బదలాయింపు జరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ ఓటమి ఇచ్చేందుకు ఈ ప్రయత్నం గా తెలుస్తోంది. రేపు ఈ కమిటీల గురించి ప్రత్యేక ప్రకటన చేస్తారు సీఎం చంద్రబాబు.

# కాంగ్రెస్ గూటికి జగన్
# శివకుమార్ కు అధిష్టానం టాస్క్



**విజయవాడ, జూన్ 4,హైదరాబాద్ పెన్ పవర్:** కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు తీసుకొనున్నారు. ఇటీవల సిద్దరామయ్య తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అగ్ర నాయకత్వం వ్యూహాత్మకంగా డీకే శివకుమార్ కు కర్ణాటక బాధ్యతలు అప్పగించింది. అయితే కేవలం కర్ణాటకలో రాజకీయ ప్రయోజనాలు పొందడం కాదు.. దక్షిణ భారతదేశంలో బలమైన శక్తిగా కాంగ్రెస్ పార్టీని తీర్చిదిద్దేందుకు డీకే శివకుమార్ ద్వారా అగ్ర నాయకత్వం బలమైన స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణ, కర్ణాటక, కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నాయి. తమిళనాడులో కాంగ్రెస్ సహకారంతో విజయ్ ప్రభుత్వం నడుస్తోంది. దక్షిణాది రాష్ట్రాలను మరింత బలమైన క్యారీడార్ గా రూపొందించుకొని.. 2029 ఎన్నికల్లో అత్యధిక ఎంపీ స్థానాలు దక్కించుకోవాలన్నది కాంగ్రెస్ అగ్ర నాయకత్వం ప్లాన్. అయితే కాంగ్రెస్ పార్టీకి ఎంతో కొంత లోటు అనేది ఏపీ నుంచి ఉంది. దానిని భర్తీ చేసే బాధ్యతను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. డీకే శివకుమార్ కు అప్పగించినట్లు తెలుస్తోంది.ఏపీలో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ అంత జగన్మోహన్ రెడ్డి వైపు ఉంది. షర్మిల ద్వారా దాని టర్న్ చేసే ప్రయత్నం జరిగిన వర్కౌట్ కావడం లేదు. ఇప్పుడున్న ఏకైక మార్గం జగన్మోహన్ రెడ్డి వద్ద ఉన్న ఓటు బ్యాంకు కాంగ్రెస్ పార్టీ వైపు టర్న్ చేయడం.. లేకుంటే జగన్మోహన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడం.. అది కాదంటే జగన్మోహన్ రెడ్డితో పొత్తు పెట్టుకోవడం. అయితే కాంగ్రెస్ పార్టీతో దోస్తీ అంటేనే అంత ఈజీగా జగన్మోహన్ రెడ్డి ఒప్పుకునే పరిస్థితి లేదు. అది డీకే శివకుమార్ ద్వారా చేయాలన్నది రాహుల్ గాంధీ ప్లాన్. రాజశేఖర్ రెడ్డి ఉన్న నాటి నుంచి కుటుంబ, వ్యాపార సన్నిహితుడు డికె శివకుమార్. ఆ కుటుంబం బలం, బలహీనతలు తెలుసు. పైగా ఆస్తి పంచాయితీలు ఇప్పుడు నడుస్తున్నాయి. ఆపై జగన్మోహన్ రెడ్డికి బెంగళూరులో విలువైన ఆస్తులు ఉన్నాయి. ఈ పరిణామాల క్రమంలో డీకే శివకుమార్ జగన్మోహన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీతో కలపగల శక్తి కలిగి ఉన్నారు. అందుకే అగ్రనేత రాహుల్ కీలక టాస్క్ ఇచ్చినట్లు తెలుస్తోంది. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలో కూటమి అధికారంలోకి రావాలి అంటే దక్షిణాది రాష్ట్రాలు కీలకం. ఐదు రాష్ట్రాలు ఉంటే అందులో మూడింట నేరుగా అధికారంలో ఉంది. మరో రాష్ట్రంలో అధికార భాగస్వామిగా ఉంది. ఏపీలో మాత్రం టీడీపీ కూటమి ఉంది. ఆ కూటమిని ఢీ కొట్టాలంటే జగన్మోహన్ రెడ్డికి మిగతా రాజకీయ పక్షాలు సాయం అవసరం. అందుకే ఆయనను కాంగ్రెస్ గూటికి తెచ్చేందుకు శివకుమార్ అప్పుడే ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. 135 పార్లమెంట్ స్థానాలు ఉన్న దక్షిణాది రాష్ట్రాల్లో మెజారిటీ సీట్లు వస్తే ఈజీగా కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో నెలకొన్న పరిస్థితులు జగన్మోహన్ రెడ్డికి తెలుసు. అందుకే ఆయన బిజెపి నుంచి బయటకు వచ్చినట్టు కనిపిస్తున్నారు. ఇదే ఊపుతో డీకే శివకుమార్ పట్టు బిగిస్తే.. జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరడం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# షర్మిలకు డీకే షాక్



**కడప జూన్ 4, పెన్ పవర్:** రాజ్యసభ పదవిపై ఆశలు పెట్టుకున్నారు షర్మిల. ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నుంచి పిలుపు రావడంతో ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. అక్కడ రాజ్యసభ భరోసా రావడంతో ఆనందంతో కనిపించారు. అయితే ఇప్పుడు సీన్ రివర్స్ అవుతున్నట్లు తెలుస్తోంది. రాజ్యసభ పదవి కష్టమేనన్న టాక్ నడుస్తోంది. దానికి కారణం లేకపోలేదు. కర్ణాటక రాజకీయాలు మారడంతో.. షర్మిలకు ఈసారి అవకాశం ఉంటుందా లేదా అనేది ఒక అనుమానం. ఎందుకంటే ఆమె కర్ణాటక నుంచి రాజ్యసభకు ఎన్నిక కావాలి. కానీ అక్కడ పరిస్థితి ఏమంత బాగాలేదు. అందుకే కాంగ్రెస్ అగ్ర నాయకత్వం పునరాలోచనలో పడినట్లు ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే షర్మిలకు షాక్ తగిలినట్లే.తన తండ్రి పేరుతో తెలంగాణలో పార్టీ ఏర్పాటు చేశారు షర్మిల. అక్కడ రాజకీయాల్లో రాణించాలని భావించారు. సుదీర్ఘ పాదయాత్ర కూడా చేశారు. కానీ అనుకున్న స్థాయిలో వర్కౌట్ కాలేదు. దీంతో తన పార్టీని ఏదో ఒక జాతీయ పార్టీలో విలీనం చేయాలని భావించారు. తన తండ్రి ఇష్టపడే కాంగ్రెస్ పార్టీలోనే విలీనం చేశారు చివరకు. అలా విలీనం చేసినందుకు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించారు. కానీ కాంగ్రెస్ హై కమాండ్ మాత్రం ఏపీ బాధ్యతలు అప్పగించింది. అచేతనంగా ఉన్న కాంగ్రెస్ పార్టీని ఊపిరి పోయాలని భావించింది. అందుకు అప్పట్లో రాజ్యసభ పదవి ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లకు కర్ణాటక నుంచి మూడు రాజ్యసభ సీట్లు ఖాళీ అవుతుండడంతో.. షర్మిలకు ఇచ్చిన హామీ అమలు చేసేందుకు కాంగ్రెస్ పెద్దలు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. పైగా వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి అత్యంత సన్నిహితుడు డి కే శివకుమార్. షర్మిలకు రాజ్యసభ పదవి దక్కుతుందంటే ఆయన సైతం సంతోషిస్తారు. ఆ నమ్మకంతోనే అగ్రనేత రాహుల్ ఢిల్లీకి పిలిపించి రాజ్యసభ పదవి ఇస్తామని షర్మిలకు చెప్పారు. అయితే ఇప్పుడు మొత్తం సీన్ రివర్స్ అవుతున్నట్లు ప్రచారం నడుస్తోంది.. అయితే అదే కర్ణాటక నుంచి షర్మిల కు అవకాశం ఇచ్చేందుకు కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశాలు జారీచేసింది. అయితే ఈ నిర్ణయంతో కర్ణాటక కాంగ్రెస్ నాయకులు అసంతృప్తికి గురవుతున్నారు. మరో రెండేళ్లలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇవి డీకే శివకుమార్ పనితీరుకు అజెండాగా నిలవనున్నాయి. అయితే ప్రారంభంలోనే రాజ్యసభ పదవి ద్వారా కాంగ్రెస్ పార్టీలో అసంతృప్తి రేగే అవకాశం ఉంది. కాంగ్రెస్ నుంచి చాలామంది నేతలు రాజ్యసభ పదవి ఆశిస్తున్నారు. ఇప్పుడు ఆ పదవిని షర్మిలకు ఇస్తే ఆ ప్రభావం డీకే శివకుమార్ పై పడుతుంది. అయితే ఇప్పుడు డీకే శివకుమార్ షర్మిల విషయంలో వెనక్కి తగ్గుతున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే షర్మిలకు షాక్ తగిలినట్టే.

# ట్రెండింగ్ లో లేబర్ అడ్డా

**గుంటూరు, జూన్ 4, పెన్ పవర్:** ఏదైనా భవన నిర్మాణమైనా, రోడ్డు నిర్మాణమైనా... అందుకోసం చాలా మంది కార్మికులు అవసరం. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్టు.. ఆయా నిర్మాణాల కోసం సరిపడ డబ్బు, ఇతరత్రా సామాగ్రి ఉన్నా.. కార్మికులు లేకపోతే... ఆ పని ఇంచు కూడా కదలదు.ఇప్పుడు అన్ని ప్రాంతాల్లో నిర్మాణాలు జోరుగా సాగుతున్న వేళ... కార్మికుల పాత్ర మరింతగా పెరిగిపోయింది. ఇక ఏపీ రాజధాని అమరావతి విషయానికి వస్తే... వేలాది మంది భవన నిర్మాణ కార్మికులు వస్తున్నారు. వెళు తున్నారు. ఒక్కో కాంట్రాక్టరు ఒక్కో రీతిన వ్యవహరిస్తున్న కారణంగా కార్మికులు ఇబ్బందులు పడుతున్న వైనం స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే కార్మికుల వసతి కోసం పక్కా ఏర్పాట్లు చేయాలని కూటమి సర్కారు తన కాంట్రాక్టర్ల తెగేసి చెబుతోంది.కాంట్రాక్టర్లకు మాట మాత్రంగా చెప్పడానికి బదులుగా అసలు కార్మికుల వసతి కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయాలి? ఆయా లేబర్ అడ్డాల్లో ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలి? వంటి విషయాలను విస్పష్టంగా చెప్పేందుకు కూటమి సర్కారు రంగంలోకి దిగింది. ఇంటిగ్రేటెడ్ లేబర్ అమెనిటీస్ సెంటర్ (లేబర్ అడ్డా) నమూనాను గుంటూరులో ఏర్పాటు చేసింది. అందులో కార్మికుల వసతి కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లను కళ్లకు కట్టినట్టు చూపింది.లేబర్ అడ్డాల్లో ఆయా ఏర్పాట్లతో పాటుగా కార్మికులకు తమ హక్కులు, బాధ్యతలపై మరింత అవగాహన పెంచే దిశగా పలు సూచనలు సలహాలను ఆ లేబర్ అడ్డాలో పొందుపరచింది. చదువు వచ్చిన కార్మికులతో పాటుగా చదువు రాని వారికి కూడా సులభంగ అర్థమయ్యేలా ఈ అవగాహన ప్రకటనలను పొందుపరచిందిఅమరావతి పరిధిలోనే కాకుండా ఇతరత్రా పని ప్రదేశాల్లో కూడా కార్మికుల కోసం ఈ తరహా లేబర్ అడ్డాలను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం కాంట్రాక్టర్లకు దిశానిర్దేశం చేసింది. ఈ సూచనలను పాటిస్తే...పని ప్రదేశాల్లో కార్మికులకు మంచి వసతులు లభించినట్టేనని చెప్పాలి.

# టీడీపీలో అనంత లొల్లి....

**అనంతపురం, జూన్ 4, పెన్ పవర్: ):** అనంతపురం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీలో ముసలం మొదలయింది. అక్కడ మాజీ ఎమ్మెల్యేకు, ప్రస్తుత ఎమ్మెల్యేకు మధ్య గత కొన్నేళ్ల నుంచి పడటం లేదు. ప్రస్తుత ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కు, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి మధ్య విభేదాలు మరింత ముదిరాయి. ఎంతగా అంటే.. తాను వచ్చే ఎన్నికల్లో అనంతపురం అర్బన్ నియోజకవర్గం నుంచి పోటీ చేయబోనని ప్రభాకర్ చౌదరి ప్రకటించారు. తాను పార్టీ హైకమాండ్ ను టిక్కెట్ ను కూడా కోరనని అన్నారు. అదే సమయంలో డీలిమిటేషన్ లో మరొక నియోజకవర్గంలో అవకాశమిస్తే వెళతానని, లేకుంటే పోటీకి దూరంగా ఉంటానని ప్రభాకర్ చౌదరి ప్రకటించారు.ఇందుకు కారణాలు కూడా లేకపోలేదు. గత ఎన్నికల్లో ప్రభాకర్ చౌదరిని కాదని తెలుగుదేశం పార్టీ నాయకత్వం దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ కు టిక్కెట్ ఇచ్చింది. కూటమి హవాలో ఆయన గెలుపొందారు. అయితే గెలిచిన నాటి నుంచి ప్రభాకర్ చౌదరిని పక్కన పెడుతూ వస్తున్నారు. ఆయన వర్గాన్ని కూడా దూరం పెడుతున్నారు. దీంతో రెండు వర్గాల మధ్య సోషల్ మీడియాలో గత కొంతకాలంగా వార్ నడుస్తుంది. దీనిపై పార్టీ హైకమాండ్ స్పందించి వెంటనే ఇద్దరినీ పిలిపించి క్లాస్ పీకారు. అయినా మార్పు రాలేదు. దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ తన అనుచరులను కావాలనే తొక్కేస్తూ నియోజకవర్గంలో ఇబ్బందులు పెడుతున్నారన్నది ప్రభాకర్ చౌదరి ఆరోపణ .మరొకవైపు త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. కార్పొరేషన్ ఎన్నికల్లో వంద శాతం సీట్లు గెలుస్తామని, ఎవరు అడ్డం పడినా గెలిచేది టీడీపీయేనని, తానేంటో చూపిస్తానని దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ మీడియా సమావేశం పెట్టి పరోక్షంగా ప్రభాకర్ చౌదరిపై సవాల్ విసిరారు. అనంతరం ప్రభాకర్ చౌదరి తాను వచ్చే ఎన్నికల్లో హైకమాండ్ తనకు అనంతపురం బీఫారం ఇచ్చినా తీసుకోనని, తాను పోటీ చేయనని చెప్పేశారు. ఇది తన వ్యక్తిగత నిర్ణయమని, ఆయన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారు కదా? ఎన్నిసార్లు గెలుస్తారో గెలవనీయండి అంటూ సెటైరికల్ గా మాట్లాడుతుండటంతో వీరిద్దరి మధ్య వార్ స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపుతుందన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతుంది. మొత్తం మీద అధికార టీడీపీలో ఈ విభేదాలు హైకమాండ్ జోక్యంతోనూ సమసిపోయేలా కనిపించడం లేదు.

## రాజ్యసభ టికెట్లపై టీడీపీ నేతల్లో టెన్షన్..

**తిరుపతి, జూన్ 4 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజ్యసభ టీడీపీ ఆశావాహుల్లో కొత్త టెన్షన్ పట్టుకుంది. అతి త్వరలో రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్న వేళ సీట్ల భర్తీ ప్రక్రియ వేగవంతమైంది. ఈ క్రమంలో రాజ్యసభ సీటు కోసం టీడీపీ ఆశావాహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. రాజ్యసభ టికెట్ కోసం టీడీపీ నేతలు గట్టిగానే పోటీపడుతున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు చుట్టూ నేతలంతా ప్రదక్షిణలు చేస్తున్న పరిస్థితి నెలకొంది.తమకు ఎలాగైన రాజ్యసభ సీటుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దాంతో రాష్ట్ర సచివాలయం, పార్టీ హెడ్ క్వార్టర్స్ వద్ద చంద్రబాబును వ్యక్తిగతంగా కలిసేందుకు క్యూ కడుతున్నారు. తాము పార్టీ కోసం ఎంతగా కష్టపడ్డారో ఎన్ని సేవలు చేశారు? రాజకీయ అనుభవాల గురించి వివరించే పనిలో పడ్డారు.అయితే, ఈ క్రమంలో రాజ్యసభ రేసులో రాష్ట్రంలోని పలువురు ప్రముఖ టీడీపీ నేతల పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. అందులో కిలారు రాజేష్, సానా సతీష్, కంభంపాటి రామ్మోహన్ రావు, టీడీ జనార్దన్, గల్లా జయదేవ్, భాష్యం రామకృష్ణ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. వీరిలో కొందరు పార్టీకి ఆర్థికంగానూ మరికొందరు రాజకీయంగా చేసిన సేవలను అధిష్ఠానం ముందు ప్రస్తావిస్తున్నట్లు తెలుస్తోంది.అందులోనూ సామాజిక సమీకరణాలు సైతం రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో కీలకంగా మారాయి. ముఖ్యంగా ఎస్సీ కోటాలో సీనియర్ నేత వర్ల రామయ్య పేరు బలంగా వినిపిస్తోంది. అలాగే, ఉత్తరాంధ్ర ప్రాంతానికి ప్రాధాన్యం వహించే చింతకాయల విజయ్‌కు బీసీ కోటాలో అవకాశం లభించే ఛాన్స్ ఉందంటూ చర్చ నడుస్తోంది. ఇక రాయలసీమ నుంచి రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి, లింగారెడ్డి పేర్లు వినిపిస్తున్నాయి. బీసీ వర్గం నుంచి మాత్రం తిప్పేస్వామి కూడా రేసులో ఉన్నట్లు పార్టీ వర్గాల సమాచారం.ఇదిలా ఉంటే.. తెలంగాణ ప్రాంతానికి చెందిన కొత్త ముఖాలకు కూడా ఈసారి రాజ్యసభలో సీటు దక్కుతుందనే ప్రచారం కూడా జోరుగా కొనసాగుతోంది. ప్రస్తుతం ఏపీ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.అసలు ఇప్పటివరకు పెద్దగా చర్చలో లేని కొందరి పేర్లు కూడా చివరి నిమిషంలో తెరపైకి వచ్చే అవకాశం కూడా ఉందని టీడీపీ శ్రేణుల్లో ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# ఒలింపిక్స్ గేమ్స్ ను పేకాటతో పోలుస్తారా? మంత్రి పార్థసారథి ఫైర్



మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటాపై విపక్షం వైసీపీ చేస్తున్న ప్రచారంపై సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఫైర్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వం సూచించిన ఒలింపిక్స్ అప్రూవర్డ్ గేమ్స్ విషయంలో దిగజారి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. "మీ బుద్ధి ప్రకారం, మీ బుద్ధికి తగ్గట్టు మాట్లాడుతున్నారు" అంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ప్రచారం చేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కేంద్రం అప్రూవ్ చేసిన గేమ్స్ ను పేకాటతో పోల్చడంపై మంత్రి ఘాటు వ్యాఖ్యలు చేశారు.

మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటాపై వైసీపీ తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. స్పోర్ట్స్ కోటా కింద పేకాటలో ప్రతిభ చూపిన వారికి కూడా ఉద్యోగాలు ఇస్తామని ప్రభుత్వం జీవో ఇచ్చిందంటూ రెండు రోజుల క్రితం వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని చేసిన విమర్శలపై మంత్రి కొలుసు ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీపై విచారణ చేయిస్తామని, కమిషన్ వేయిస్తామని వైసీపీ చెబుతోందని మీడియా మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, అధికారంలోకి రాని వారు ఏమైనా చెప్పొచ్చని, అధికారంలోకి వస్తే స్వర్గాన్ని కిందకు దించుతామని కూడా చెప్పొచ్చు అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.అబద్ధాలు చెప్పి, ప్రజలలో గందరగోళం సృష్టించేలా ప్రయత్నం చేయకూడదని మంత్రి వ్యాఖ్యానించారు. బాధ్యత గల ప్రతిపక్షంగా నడుచుకోవాలని హితవుపలికారు. డీఎస్సీలో ఎటువంటి అక్రమాలు జరగలేదని అధికారులు వివరణ ఇస్తున్నా, అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై మంత్రి మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ వైసీపీపై విరుచుకుపడ్డారు.

**చంద్రబాబుపై ప్రశంసలు**

ముఖ్యమంత్రి సహాయనిధిపై మంత్రి కొలుసు పార్థసారథి కీలక వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ప్రజలకు ఉదారంగా సహాయం చేస్తున్నారని తెలిపారు. తన నియోజకవర్గంలోనే రెండు వేల మందికి మేలు చేశారని, ఇందుకోసం రూ.14 కోట్లు విడుదల చేశారని వివరించారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గం నుంచి వేలాది మందికి సీఎంఆర్ఎఫ్ నుంచి సాయం చేస్తున్నారని వెల్లడించారు. ఇక ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కేబినెట్ మధ్యలోనే వెళ్లిపోయారని మీడియా ప్రశ్నించగా, ముఖ్యమంత్రి చంద్రబాబు అనుమతి తీసుకునే ప్రైవేటు కార్యక్రమం కోసం పవన్ వెళ్లారని వివరించారు.

# ఎబోలా అనుమానిత కేసు? హైదరాబాద్‌లో అధికారుల అప్రమత్తం!

భాగ్యనగరంలో ఒక ఎబోలా అనుమానిత కేసు కలకలం రేపుతోంది. సుడాన్ దేశం నుండి హైదరాబాద్ వచ్చిన ఒక వ్యక్తికి ఎబోలా లక్షణాలు ఉన్నాయనే అనుమానంతో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. వెంటనే ఆ వ్యక్తిని ప్రత్యేక మెడికల్ అబ్జర్వేషన్‌కు తరలించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే ఇది కేవలం అనుమానం మాత్రమేనని, ఎబోలా కేసుగా ఇంకా కన్ఫర్మ్ కాలేదని అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఆందోళన చెందకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు చూద్దాం.

**సుడాన్ వ్యక్తిలో లక్షణాలు:**

ఇటీవలే సుడాన్ దేశం నుండి ఒక వ్యక్తి హైదరాబాద్‌కు వచ్చాడు. అయితే అతనికి ఎబోలా వైరస్ సోకినప్పుడు వచ్చే కొన్ని ప్రాథమిక లక్షణాలు కనిపించడంతో స్థానిక హెల్త్ అఫీషియల్స్ అలర్ట్ అయ్యారు. ఇక ఆలస్యం చేయకుండా అతడిని ఐసోలేషన్‌కు తరలించి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో ఈ వైరస్ ఎక్కువగా ఉండటం తో , అధికారులు ఈ కేసును చాలా సీరియస్‌గా తీసుకుని ముందస్తు చర్యలు చేపట్టారు.

**ఎయిర్‌పోర్టులో టైట్ స్క్రీనింగ్:**

ఈ ఎబోలా ఆందోళనల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో విదేశాల నుండి, ముఖ్యంగా ఆఫ్రికా దేశాల నుండి వచ్చే ప్రయాణికుల కోసం నిఘాను గట్టి జేసింది. ఎయిర్‌పోర్టులోనే ప్రత్యేక స్క్రీనింగ్, హెల్త్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఇక ఎవరికైనా కొద్దిగా అనుమానాస్పద లక్షణాలు ఉన్నా.. వెంటనే వారిని నిశితంగా పరిశీలించేందుకు హెల్త్ టీమ్స్ సిద్ధంగా ఉన్నాయి.


**భయం వద్దు:**

ఈ వార్త తెలియగానే చాలా మంది కంగారు పడుతున్నారు కానీ, అధికారులు ఇది కేవలం అనుమానం మాత్రమేనని చెబుతున్నారు. ఇక హైదరాబాద్‌లో గానీ, తెలంగాణలో గానీ ఇప్పటివరకు ఒక్క ఎబోలా కేసు కూడా అధికారికంగా నమోదు కాలేదు. ల్యాబ్ రిపోర్టులు వస్తే తప్ప అసలు విషయం తెలియదని, కాబట్టి సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మి ప్రజలు అనవసరంగా భయపడాల్సిన అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు.

**కానీ.. జాగ్రత్తలు మాత్రం తప్పనిసరి:**

ఇక అందరు జాగ్రత్తలు పాటించడం చాలా అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. విదేశాల నుండి వచ్చిన వారితో మాట్లాడేటప్పుడు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో కొంచెం అప్రమత్తంగా ఉండాలి. జ్వరం, ఒళ్లు నొప్పులు లాంటి లక్షణాలు ఏవైనా తీవ్రంగా అనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. మన జాగ్రత్తే మనకు శ్రీరామరక్ష అని హెల్త్ డిపార్ట్‌మెంట్ చెబుతోంది. ప్రస్తుతానికి హైదరాబాద్ హెల్త్ టీమ్స్ పరిస్థితిని పూర్తిగా తమ కంట్రోల్‌లోనే ఉంచుకున్నాయి. ఎబోలా అనుమానిత వ్యక్తికి చికిత్స అందిస్తూనే, వైరస్ వేరే వాళ్లకు రాకుండా అన్ని నియమాలు ఫాలో అవుతున్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ ముందస్తు చర్యల వల్ల ఎలాంటి ప్రమాదం పొంచి లేదని అనుకోవచ్చు. కాబట్టి ఆందోళన పక్కనబెట్టి, కాస్త అప్రమత్తంగా ఉంటే మంచిది అని నిపుణుల అభిప్రాయం.

# ఏపీలో 'సర్'.. పార్టీల జాతకాలు తారుమారు చేస్తుందా? టెన్షన్ లో నేతలు



ఏపీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (సర్) త్వరలో మొదలుకానుంది. ఈ నెల 15 నుంచి వచ్చేనెల 14తేదీ వరకు ఓటర్ల జాబితాను పరిశీలించేందుకు బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికి తిరగనున్నారు. వలస వెళ్లినవారి ఓట్లతోపాటు డ్యూప్లికేట్, డెత్ ఓటర్లను తొలగించేందుకు ఎన్నికల కమిషన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలనే ఆలోచనతో ఎన్నికల సంఘం చేపడుతున్న ఈ కార్యక్రమం రాజకీయ పార్టీల్లో గుబులు పుట్టిస్తోంది. ఇప్పటివరకు సర్ పూర్తి చేసిన రాష్ట్రాల్లో పార్టీల జాతకాలు తారుమారు కావడంతో రాష్ట్రంలో అధికార, ప్రతిపక్షాలు అలర్ట్ అయ్యాయి.

ఈ నెల 15 నుంచి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభిస్తున్నారు. నెలరోజుల పాటు ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించనున్న అధికారులు వచ్చేనెల 21న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. ఆ తర్వాత అభ్యంతరాలు స్వీకరించి, వాటి పరిశీలన అనంతరం సెప్టెంబరు 22న తుది జాబితాను విడుదల చేస్తారు. స్థానిక ఎన్నికల ముందు రాష్ట్రంలో జరుగుతున్న ఈ ప్రక్రియ రాజకీయ పార్టీలకు ముచ్చెమటలు పట్టిస్తుంది. ముఖ్యంగా విపక్ష వైసీపీ సర్ పై అప్రమత్తంగా ఉండాలని కేడర్ ను అప్రమత్తం చేస్తోంది. ఇప్పటికే అన్ని నియోజకవర్గాల్లో బూత్ లెవల్ ఏజెంట్లకు ఈ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది వైసీపీ.సర్ లో నిజమైన ఓటు ఏ ఒక్కటీ తొలగించకుండా పార్టీ కేడర్ జాగ్రత్తగా ఉండాలని వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి ఇప్పటికే సూచించారు. సర్ లో భారీగా ఓట్లు తొలగించడం వల్ల బెంగాల్, తమిళనాడు ప్రభుత్వాలు అధికారం కోల్పోయిన విషయాన్ని ఆయన ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో విపక్షంలో ఉన్నందున వైసీపీ మద్దతుదారుల ఓట్లు తొలగించే కుట్ర జరగొచ్చని సందేహం వ్యక్తం చేశారు. దీంతో వైసీపీ నియోజకవర్గ ఇంచార్జులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సర్ విధానంపై కేడర్ కు శిక్షణ పూర్తి చేశారు. ఇదే సమయంలో అధికార టీడీపీ సైతం సర్ పై పూర్తిగా ఫోకస్ చేసిందని అంటున్నారు. స్థానిక ఎన్నికల ముందు ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలని పార్టీ కేడర్ కు టీడీపీ హైకమాండ్ సూచనలు చేస్తోందని చెబుతున్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బూత్ లెవల్ కమిటీలకు శిక్షణ ఇస్తూ సర్ లో ఏం చేయాలి? ఎలా చేయాలి? అన్న అంశాలపై సూచనలు, సలహాలిస్తున్నట్లు చెబుతున్నారు.

దీంతో రాష్ట్రంలో సర్ ప్రారంభానికి 15 రోజుల ముందే రాజకీయంగా వేడి పెరిగిపోయిందని అంటున్నారు. సర్ ప్రక్రియ వల్ల బెంగాల్ లో దాదాపు 90 లక్షల ఓట్లు తొలగించినట్లు చెబుతున్నారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆ రాష్ట్రాన్ని

15 ఏళ్లు పాలించిన మమత బెనర్జీ తట్టాబుట్టా సర్దుకోవడం దేశంలో ఇతర పార్టీలకు ఓ హెచ్చరికగా వ్యాఖ్యానిస్తున్నారు. ఇక తమిళనాడులో సైతం డీఎంకే అధికారం కోల్పోయిన తీరు విపక్ష పార్టీలను భయపెడుతున్నట్లు చెబుతున్నారు. ఈ కారణంగానే ఏపీలో అధికార టీడీపీ కన్నా, విపక్ష వైసీపీ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటోందని వ్యాఖ్యానిస్తున్నారు.

# పవన్ మీద వైఎస్సార్ కేసులు పెట్టారా...కేవీపీ చెప్పిందిదే ?

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హైదరాబాద్ లోని తన ఇంట్లో ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ నాయకులు అంటూ పేర్లు పెట్టకుండా కొందరిని విమర్శించారు. అదే సమయంలో వైఎస్సార్ మీద మాత్రం విమర్శలు సంధించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ గురించి కొన్ని కామెంట్స్ కూడా చేశారు. వైఎస్సార్ పాలనలో తమ వద్దకు ఒక పోలీస్ అధికారి వచ్చారని కూడా చెప్పారు. తాము రాజకీయాల్లోకి వస్తున్నట్లుగా అడిగి ఆరా తీసారని కూడా పవన్ చెప్పారు. అయితే ప్రాంతీయ వాదం మీద ఆయన ఎక్కువగా ఫోకస్ చేయడంతో వైఎస్సార్ మీద చేసిన విమర్శలు కొంత పక్కకు వెళ్ళాయి. కానీ దీనిని వైఎస్సార్ నీడగా అంతా చెప్పుకునే ఆయన ప్రాణ స్నేహితుడు రాజ్యసభ మాజీ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు తప్పుపట్టారు. దీంతో ఆయన పవన్ కళ్యాణ్ కి ఘాటు లేఖను తాజాగా సంధించారు.

**కాంగ్రెస్ అంటే వైఎస్సార్ :**

ఆ లేఖలో కేవీపీ కొంత వ్యంగ్యోక్తులు కూడా చేశారు. కాంగ్రెస్ అనగానే వైఎస్సార్ గుర్తొచ్చినందుకు ధన్యవాదాలు అంటూ మొదలెట్టిన కేవీపీ వైఎస్సార్ విషయంలో మీ వ్యాఖ్యలను ఖండిస్తున్నానని కుండ బద్ధలు కొట్టారు. అసలు వైఎస్సార్ కి ఏపీలో ఉన్న రాజకీయ పార్టీ వైసీపీకి ఎలాంటి సంబంధం లేదని చెబుతూ పవన్ ఈ సంగతి తెలుసుకోవాలని అన్నారు



ఇక వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు పవన్ మీద ఎలాంటి కేసులు పెట్టలేదని కేవీపీ స్పష్టం చేశారు

**లై డిటెక్టర్ టెస్ట్ చేయాలి :**

పవన్ కళ్యాణ్ వద్దకు వచ్చి వైఎస్సార్ కేసులు పెట్టమన్నారు అని చెప్పిన ఆ పోలీసు అధికారికి లై డిటెక్టర్ టెస్ట్ చేయాలని కేవీపీ కోరారు. దాంతో సదరు పోలీసు అధికారి చెప్పింది తప్పు అని కేవీపీ ఖండించినట్లు అయింది. ఒక వేళ సదరు పోలీసు అధికారి చెప్పిందేం నిజమైతే తాను తెలంగా ముఖ్యమంత్రి రిలీఫ్‌ఫండ్‌కు లేదా స్వచ్ఛంద సంస్థకు పది కోట్ల రూపాయలు ఇస్తానని కేవీపీ తనదైన శైలిలో ఒక హాట్ సవాల్ చేశారు.

**ఆరోపణలు అవివేకం :**

వైఎస్సార్ ఈ లోకాని వీడి ఏనాడో వెళ్ళిపోయారు అని కేవీపీ గుర్తు చేశారు. వైఎస్సార్ చనిపోయిన 17 ఏళ్ల తర్వాత కూడా ఆయనపై ఆరోపణలు చేయడం అవివేకం అని కేవీపీ పవన్ ని ఉద్దేశించి ఘాటు విమర్శలు చేశారు. అంతే కాదు రెండు తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ బలంగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు. ఇచ్చిన హామీలు అమలు చేయడానికి చంద్రబాబు పైన లేదా లేదా కేంద్రంపై ఒత్తిడి తేవాలని పవన్ కళ్యాణ్ కి కేవీపీ రామచంద్రరావు సూచించారు. మొత్తానికి తన మిత్రుడు వైఎస్సార్ మీద పవన్ చేసిన కామెంట్స్ మీద కేవీపీ ధర్మాగ్రహం ప్రదర్శించారు అనుకోవాలి. రాజకీయాల్లో ఉన్న ఆయన వారసులు ఎవరూ ఖండించలేదు. అంతే కాదు వైఎస్సార్ పేరు చెప్పుకుని రాజకీయాల్లో రాణిస్తున్న వారు కూడా పవన్ వ్యాఖ్యల మీద కనీసంగా స్పందించలేదు. కేవీపీ ఘాటు లేఖతో వారంతా భుజాలు తడుముకునే పరిస్థితి ఏర్పడింది అని అంటున్నారు.

# జపాన్‌లో ఇండియన్స్‌కు గౌరవం లేదా?



ప్రపంచంలోనే అత్యంత మర్యాదపూర్వకమైన నాగరికత గల దేశంగా జపాన్‌కు మంచి పేరుంది. అలాంటి జపాన్‌లో భారతీయుల పట్ల వివక్ష చూపిస్తున్నారా? అనే సరికొత్త చర్చ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ యూట్యూబర్ సిద్ధార్థ్ భిమాని తాజాగా జపాన్ పర్యటనకు వెళ్లినప్పుడు తనకు ఎదురైన ఒక చేదు అనుభవాన్ని వీడియో రూపంలో పంచుకున్నారు. ఈ వీడియో నెటిజన్ల మధ్య పెద్ద వాదోపవాదాలకే దారితీసింది. అసలు జపాన్‌లో ఏం జరిగిందో ఇప్పుడు చూద్దాం..

**వ్లాగర్ వేసిన ప్రశ్న:**

యూట్యూబర్ సిద్ధార్థ్ భిమాని జపాన్‌లోని కొన్ని షాపులకు వెళ్లినప్పుడు అక్కడి సిబ్బంది ప్రవర్తన తనను తీవ్రంగా నిరాశపరిచిందని చెప్పారు. ఇక మిగిలిన దేశాల కస్టమర్లతో చాలా మర్యాదగా, శ్రద్ధగా మాట్లాడుతున్న స్టోర్ స్టాఫ్.. ఇండియన్స్‌ని చూసేసరికి అంతగా ఆదరించడం లేదని, కనీస ఫ్రెండ్లీనెస్ చూపించలేదని ఆయన ఆరోపించారు. కేవలం నేషనాలిటీ ఆధారంగానే తమకు ఇలాంటి ట్రీట్‌మెంట్ ఎదురైందా? అనే సందేహాన్ని ఆయన లేవనెత్తారు.

**నెట్టింట మొదలైన పెద్ద చర్చ:**

ఈ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో నెటిజన్లు రెండు వర్గాలుగా విడిపోయారు. కొందరు సిద్ధార్థ్ అభిప్రాయంతో ఏకీభవిస్తూ, తాము కూడా జపాన్ వెళ్లినప్పుడు ఇలాంటి అనుభవాలనే ఎదుర్కొన్నామని కామెంట్స్ పెట్టారు. అయితే, మెజారిటీ నెటిజన్లు మాత్రం సిద్ధార్థ్ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపట్టారు. ఇక జపాన్ టూరిస్టులకు ఎంతో రెస్పెక్ట్ ఇస్తుందని, ఇది కేవలం ఆయనకు జరిగిన ఒకటో రెండో వ్యక్తిగత సంఘటనలు మాత్రమే కావచ్చు కానీ, మొత్తం దేశాన్ని అనడం కరెక్ట్ కాదని వాదించారు.

**భాషా సమస్య కూడా కావచ్చు:**

జపాన్ వెళ్లొచ్చిన చాలా మంది భారతీయులు ఆ దేశానికి మద్దతుగా నిలిచారు. "నేను ఏడాది క్రితమే అక్కడికి వెళ్లాను, జపాన్ లో ప్రతి ఒక్కరూ గౌరవం ఇచ్చారు" అని ఒకరు కామెంట్ చేయగా.. "బ్రాయ్! అసలు నువ్వు అక్కడ షాపింగ్ ఎందుకు చేశావు? విండో షాపింగ్ చేసి ఉంటే నవ్వు పేస్ తో పలికేవాళ్లు" అంటూ మరికొందరు సరదాగా కౌంటర్లు వేశారు.

ఇక జపాన్‌లో ఇంగ్లీష్ మాట్లాడే వాళ్లు తక్కువ కాబట్టి, అక్కడ ఉండే భాషా సమస్య మరియు వారి సంస్కృతిని కొందరు తప్పుగా అర్థం చేసుకుని ఉంటారని మరికొందరు విశ్లేషించారు. ఎవరో ఒకరు ఇద్దరు అలా సరిగ్గా ప్రవర్తించనంత మాత్రాన దేశం మొత్తం ఇండియన్స్ ను గౌరవించడం లేదు అనుకోవడం పొరపాటే అవుతుంది. ఇక ఎవరికైనా విదేశాల్లో ఇలాంటి అనుభవాలు ఎదురైనప్పుడు టెన్షన్ పడటం సహజం. అయితే, సిద్ధార్థ్ భిమాని అనుభవాన్ని పూర్తిగా కొట్టిపారేయలేకపోయినా, జపాన్ ఆతిథ్య మర్యాదలకు ఉన్న బ్రాండ్ ఇమేజ్ మాత్రం చెక్కుచెదరలేదని మెజారిటీ నెటిజన్ల కామెంట్స్ బట్టి అర్థమవుతోంది.

# దేశంలో పెట్రోల్ డీజిల్ రేట్లను చాలా తక్కువనే పెంచినాం: హర్దీప్ సింగ్ పూరీ




ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరల హెచ్చుతగ్గుల వల్ల అనేక దేశాల్లో ఇంధన ధరలు ఆకాశాన్ని తాకుతుంటే.. భారత్ లో మాత్రం పెట్రోల్, డీజిల్ ధరల పెంపు చాలా స్వల్పంగా ఉందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ అన్నారు. గురువారం న్యూఢిల్లీలో జరిగిన మారుతీ సుజుకీ 'వ్యాగన్ ఆర్ ఫ్లెక్స్-ఫ్యూయల్' కార్ లాంచ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. దేశీయ ఇంధన వ్యూహాలు, భవిష్యత్తు ఇంధన ప్రణాళికలపై కీలక విషయాలను పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం వెంటాడుతున్నా.. భారత్ ఈ సవాలును ఎంతో సమర్థవంతంగా ఎదుర్కొంటోందని కొనియాడారు.ప్రపంచంలోని మొత్తం 193 దేశాల ఇంధన ధరల పెంపులను తాము విశ్లేషించామని.. ఇందులో అత్యంత తక్కువగా పెట్రోల్ డీజిల్ రేట్లను పెంచిన దేశాల్లో జపాన్ తర్వాత భారతదేశమే 2వ స్థానంలో నిలిచిందని హర్దీప్ సింగ్ పూరీ లెక్కలతో సహా వెల్లడించారు. అంతర్జాతీయంగా తీవ్ర ఒడిదుడుకులు ఉన్నప్పటికీ, సామాన్య ప్రజలపై భారం పడకుండా ప్రభుత్వం ఇంధన భద్రతతో పాటు స్థిరత్వాన్ని కాపాడుకుంటూ వస్తోందని చెప్పారు. భారతదేశం అనుసరిస్తున్న వ్యూహాత్మక ఇంధన విధానాల వల్లే ఈ అరుదైన స్థిరత్వం సాధ్యమైందని చెప్పుకొచ్చారు. క్రూడ్ సోర్సింగ్ డైవర్సిఫికేషన్.. చమురు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, దేశీయంగా ఇథనాల్ ఉత్పత్తిని పెంచడం వంటి చర్యలు ఇందుకు ఎంతో దోహదపడ్డాయన్నారు.

దేశం కేవలం సంప్రదాయ ఇంధనాలపైనే ఆధారపడకుండా, పర్యావరణహిత స్వచ్ఛమైన ఇంధనాల వైపు వేగంగా అడుగులు వేస్తోందని వివరించారు. ఇందులో భాగంగానే ఫ్లెక్స్-ఫ్యూయల్ వాహనాల వాడకాన్ని

దేశవ్యాప్తంగా వేగంగా విస్తరించడానికి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు ప్రకటించారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ రూల్స్ ప్రకారం.. 85 శాతం వరకు ఇథనాల్ కలిపిన 'జు85' ఇంధనాన్ని మోనో-ఫ్యూయల్ స్టాండర్డ్‌గా గుర్తించామని, ఇది దేశంలో ఫ్లెక్స్-ఫ్యూయల్ వాహనాల ఇండస్ట్రీకి పెద్ద మార్పులు తీసుకువస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కోట్లాది వాహనదారులు ఇథనాల్ బ్లెండింగ్ వైపు మారడం అనేది దేశ దీర్ఘకాలిక ఇంధన ప్రణాళికకు ఒక బలమైన పునాదిగా మారి ఇంధన ధరల స్థిరత్వానికి మరింత ఊతమిస్తుందని చెప్పారు.

# అరే బాబు AI వాడటం చీటింగ్ కాదు.. కుర్ర గ్రాడ్యుయేట్లకు డెలాయిట్ సీఈఓ క్రేజీ సలహా




ఈ రోజుల్లో ఏఐ అనే పదం వింటేనే ఉద్యోగులతో పాటు కొత్తగా జాబ్ మార్కెట్లోకి వస్తున్న చాలా మంది యువతలో కంగారు కనిపిస్తోంది. భవిష్యత్తులో అన్ని పనులూ ఏఐ చేసేస్తే మేము ఎలా బతకాలి అనే భయం చాలా మందిని వెంటాడుతోంది. దీంతో ఏఐ వాడకాన్ని, ఏఐ టూల్స్ ని వాడటానికి చాలా మంది దూరంగా జరుగుతున్నారు. ముఖ్యంగా కాలేజీల నుంచి ఏఐ యుగంలో జాబ్ మార్కెట్లోకి వస్తున్న యువతలో ఈ సాంకేతికతపై ఉన్న అభద్రతాభావం గురించి డెలాయిట్ కంపెనీ సీనియర్ అధికారి క్లారిటీ ఇచ్చారు. అసలు ఆయన ఏఐ గురించి ఏమంటున్నారు, నేటి తరం యువత దాని నుంచి ఏం గ్రహించాలనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం..

వేగంగా ఏఐ విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో.. కాలేజీలు విద్యార్థులను భవిష్యత్తు పని వాతావరణానికి సరిగ్గా సిద్ధం చేయడంలో విఫలమవుతున్నాయని గ్లోబల్ కన్సల్టింగ్ సంస్థ 'డెలాయిట్' ఆసియా-పసిఫిక్ బ్రాంచ్ సీఈఓ రాబ్ హిల్లార్డ్ సంచలన కామెంట్స్ చేశారు. యూనివర్సిటీలు ఏఐ టెక్నాలజీని ఒక విద్యా సాధనంగా కాకుండా.. పరీక్షల్లో కాపీయింగ్, చీటింగ్ చేయడానికి వాడే ఒక తప్పుడు మార్గంగా విద్యార్థులకు బోధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ఇప్పుడిప్పుడే డిగ్రీలు పూర్తి చేసుకుని ఉద్యోగాల్లోకి వస్తున్న యువత ఏఐ పట్ల ఒక నెగటివ్ భావనతో కెరీర్ స్టార్ట్ చేస్తున్నారని అన్నారు.

మారిన కాలానికి అనుగుణంగా విద్యాసంస్థలు తమ బోధనా విధానాన్ని మార్చాలని, ఏఐని కేవలం ఒక నిషేధిత వస్తువులా చూడటం మానేయాలని హిల్లార్డ్ హితవు పలికారు. భవిష్యత్తులో ఉద్యోగాలు పెంపొందించుకోవాలంటే మనుషులకు, మెషీన్లకు మధ్య ఒక సరైన సమన్వయం అవసరమని.. విద్యార్థులు ఈ టెక్నాలజీని ప్రత్యక్షంగా ఉపయోగిస్తూ నేర్చుకుంటేనే ఇది సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. దాదాపు 42 శాతం కాలేజీలు ఏఐ వాడకాన్ని నిరుత్సాహపరుస్తుండగా, 11 శాతం విద్యాసంస్థలు దీనిపై పూర్తిగా నిషేధం విధించాయని గాలప్ అండ్ లుమినా ఫౌండేషన్ నిర్వహించిన తాజా సర్వేలో తేలింది. విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచనా శక్తి తగ్గకూడదనే ఉద్దేశంతో విద్యావేత్తలు ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ, ప్రాక్టికల్ లైఫ్‌లో దీనివల్ల నష్టం జరుగుతోందని నిపుణులు అంటున్నారు.

డెలాయిట్, పీడబ్ల్యూసీ వంటి బిగ్-ఫోర్ సంస్థలు తమ రోజువారీ పనులలో జనరేటివ్ ఏఐని వేగంగా భాగం చేస్తున్నాయి. డేటా విశ్లేషణ.. రిపీటెడ్ గా చేయాల్సిన పనులను ఏఐ ద్వారా త్వరగా ముగించడం వల్ల జూనియర్ లెవెల్ ఉద్యోగాలపై దీని ప్రభావం పడుతోంది. అయితే రాబ్ హిల్లార్డ్ తమ సంస్థ వ్యూహాన్ని వివరిస్తూ.. తాము రికార్డు స్థాయిలో గ్రాడ్యుయేట్లను ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నామని, వారిని భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం చేయడానికి శిక్షణపై భారీగా పెట్టుబడులు పెడుతున్నామని స్పష్టం చేశారు. ఏఐని చీటింగ్‌గా కాకుండా ఒక స్మార్ట్ వర్కింగ్ టూల్‌గా గుర్తించినప్పుడే ఏఐ యుగంలో జాబ్ మార్కెట్లో నిలదొక్కుకోగలరని చెప్పారు.

# క్రెడిట్ కార్డ్ సడెన్‌గా బ్లాక్ అయ్యిందా..? సైబర్ అటాక్ కాదు.. ఇలా చేస్తే వెంటనే అన్‌బ్లాక్




రెస్టారెంట్‌లో బిల్లు కట్టేటప్పుడో, ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకునేటప్పుడో లేదా విదేశీ ప్రయాణాల్లో ఉన్నప్పుడో అప్పటివరకు బాగానే పనిచేసిన క్రెడిట్ కార్డ్ అకస్మాత్తుగా బ్లాక్ అయితే ఎవరికైనా ఒక్కసారిగా కంగారు పుడుతుంది. లావాదేవీ రిజెక్ట్ కాగానే చాలామంది తమ కార్డ్ హ్యాకింగ్‌కు గురైందని లేదంటే ఎవరో మోసం చేశారని భయపడతారు. ప్రస్తుతం బ్యాంకులు క్రెడిట్ కార్డులను బ్లాక్ చేయడానికి అనేక భద్రతా కారణాలు ఉన్నాయి. వీటిలో ఎక్కువ భాగం తాత్కాలికమైనవే కాబట్టి.. ఆందోళన చెందకుండా అసలు సమస్య ఎక్కడ వచ్చిందో తెలుసుకోవడం ముఖ్యం. సమస్య ఏంటో తెలియకుండా పదే పదే కార్డ్ ఉపయోగించడానికి ప్రయత్నించడం వల్ల పరిస్థితి మరింత క్లిష్టతరం అవుతుంది. కార్డ్ బ్లాక్ అయినప్పుడు మొదటగా బ్యాంక్ నుండి వచ్చిన ఎస్ఎమ్ఎస్, ఈమెయిల్, యాప్ నోటిఫికేషన్లను పరిశీలించాలి. ఆధునిక బ్యాంకింగ్ వ్యవస్థలు అనుమానాస్పద లావాదేవీలను 24 గంటలూ పసిగడుతుంటాయి. మీరు ఎప్పుడూ లేనిది అకస్మాత్తుగా వేరే ఊరిలో లేదా విదేశాలలో పెద్ద మొత్తంలో షాపింగ్ చేసినా.. వరుసగా తప్పుడు పిన్ నంబర్ ఎంటర్ చేసినా బ్యాంక్ సెక్యూరిటీ సిస్టమ్ ఆటోమేటిక్‌గా కార్డ్‌ను తాత్కాలికంగా హోల్డ్‌లో పెడుతుంది. ఇలాంటి సమయాల్లో బ్యాంక్ యాప్‌లోకి వెళ్లి సదరు లావాదేవీని మీరే చేశారని కన్ఫర్మ్ చేస్తే కార్డ్ వెంటనే అన్‌బ్లాక్ అవుతుంది.మరో ప్రధాన కారణం క్రెడిట్ కార్డ్ బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం. గడువు ముగిసినా కనీస బకాయిలు కట్టకపోయినా, అకౌంట్లో బ్యాలెన్స్ లేక ఆటో-డెబిట్ ఫెయిల్ అయినా బ్యాంకులు కార్డును నిలిపివేస్తాయి. మీ క్రెడిట్ లిమిట్ దాటినప్పుడు కూడా ఇలా జరుగుతుంది. ఇవేవీ కాకపోతే.. ఖ్జ అప్‌డేట్ పెండింగ్‌లో ఉండటం.. పాన్ కార్డ్ వివరాలు తప్పుగా ఉండటం వల్ల కూడా బ్యాంకులు లావాదేవీలను నిలిపివేస్తుంటాయి. కొత్త కార్డుల్లో అంతర్జాతీయ లావాదేవీల ఆప్షన్ డీఫాల్ట్‌గా డిసేబుల్ అయి ఉంటుంది. నెట్ బ్యాంకింగ్ ద్వారా దీనిని ఆన్ చేసుకోవాల్సి ఉంటుంది.

కార్డ్ రీడర్ లేదా వెబ్‌సైట్లలో లావాదేవీ ఫెయిల్ అయినప్పుడు.. కస్టమర్ కేర్‌ను సంప్రదించకుండా పదే పదే ప్రయత్నించడం అతిపెద్ద పొరపాటు. ఇలా చేయడం వల్ల

బ్యాంక్ సాఫ్ట్‌వేర్ మిమ్మల్ని ఫ్రాడ్‌గా భావించి కార్డును పూర్తిగా బ్లాక్ చేసే ప్రమాదం ఉంది. ఒకవేళ మీ అనుమతి లేకుండానే ఏదైనా లావాదేవీ జరిగినట్లు గుర్తిస్తే.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే కార్డును ఫ్రీజ్ చేసి బ్యాంకుకు ఫిర్యాదు చేయాలి. ఆర్‌బీఐ రూల్స్ ప్రకారం సైబర్ మోసాలపై ఎంత వేగంగా స్పందిస్తే.. అంతగా ఆర్థిక నష్టాల నుండి తప్పించుకోవచ్చు. బిల్లులు కట్టడం, కేవైసీ అప్‌డేట్ చేయడం, కస్టమర్ కేర్ వెరిఫికేషన్ ద్వారా క్రెడిట్ కార్డులను సులభంగా తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు. సో ఎప్పుడైనా కార్డ్ బ్లాక్ అయిందే కంగారు పడకుండా సరైన పద్ధతిలో దానిని డీల్ చేయటం మంచిది.

## కొత్త వ్యాగన్‌ఆర్ లాంచ్ చేసిన మారుతీ సుజుకీ..
# 100% ఇథనాల్‌తో నడిచే సరికొత్త కారు




భారత ఆటోమొబైల్ రంగంలో సరికొత్త విప్లవానికి తెరలేచింది. అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ.. మొట్టమొదటి ఫ్లెక్స్-ఫ్యూయల్ ప్యాసింజర్ కారుగా 'వ్యాగన్ ఆర్' మోడల్‌ను గురువారం మార్కెట్లోకి విడుదల చేసింది. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి సమక్షంలో ఈ చారిత్రాత్మక లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. దేశ ఇంధన ప్రయాణంలో ఇదొక సరికొత్త అధ్యాయమని, క్రూడ్ ఆయిల్ దిగుమతులను తగ్గించడంతో పాటు కార్బన్ ఉద్గారాల నియంత్రణకు ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని కంపెనీ ఎండీ, సీఈఓ హిసాషి టకేయుచి అన్నారు.సాధారణంగా ఇప్పుడు మన రోడ్లపై తిరిగే కార్లు గరిష్టంగా 20 శాతం ఇథనాల్ కలిపిన జు20 పెట్రోల్‌తో మాత్రమే నడుస్తాయి. ఈ సరికొత్త వ్యాగన్ ఆర్ కారు సాధారణ పెట్రోల్ నుండి మొదలుకొని 100 శాతం స్వచ్ఛమైన ఇథనాల్ వరకు ఎలాంటి ఇంధనంతోనైనా ఇబ్బంది లేకుండా సజావుగా నడుస్తుంది. ఇథనాల్‌కు ఉండే తుప్పు పట్టే గుణాన్ని తట్టుకునేలా మారుతీ సుజుకీ ఇంజనీరింగ్ టీం దీని ఫ్యూయల్ సిస్టమ్‌ను ప్రత్యేకంగా రీడిజైన్ చేసిందట. ఈ సాంకేతికత ద్వారా కేవలం ఆటోమొబైల్ రంగమే కాకుండా భారతీయ రైతులు, ఇథనాల్ ఉత్పాదకులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం కానున్నాయి. విదేశీ చమురుపై ఆధారపడటాన్ని తగ్గించి.. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో ఇది కీలక పాత్ర పోషించనుంది. దేశంలో ఫ్లెక్స్-ఫ్యూయల్ వాహనాల వాడకాన్ని వేగంగా విస్తరించేందుకు ప్రభుత్వం మొదటి విడతగా ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై-పుణె-నాగ్‌పూర్ కారిడార్లలో 50 నుండి 100 ఇథనాల్ పంపింగ్ స్టేషన్లను ప్రారంభించనుంది. ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఈ సంఖ్యను 500 కి

కేవలం ఇథనాల్ మాత్రమే కాకుండా.. భవిష్యత్ ఇంధన మార్పుల కోసం భారతదేశం మరిన్ని ముందడుగులు వేస్తోంది. దేశవ్యాప్తంగా 10 ప్రధాన రహదారులపై హైడ్రోజన్‌తో నడిచే బస్సులు, ట్రక్కులను పైలట్ ప్రాజెక్ట్ కింద నడపనున్నట్లు మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. ఈ మెగా ప్రాజెక్ట్ కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా గ్రూప్, ఎన్టీపీసీ, అశోక్ లేలాండ్ వంటి దిగ్గజ సంస్థలు ప్రభుత్వంతో చేతులు కలిపాయి. అంతేకాకుండా విమానాలు, ఫైటర్ జెట్లలో వాడే 'సస్టైనబుల్ ఏవియేషన్ ఫ్యూయల్' ఉత్పత్తిని కూడా పెంచుతున్నామని.. మరో రెండేళ్లలో భారత్ ఇంధనాన్ని దిగుమతి చేసుకునే దేశం నుండి ఎగుమతి చేసే దేశంగా ఎదుగుతుందని గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఈ ఫీల్డ్‌లో జాబ్స్ చేసేటోళ్లను AI కూడా టచ్ చేయలేదు.. సీక్రెట్ చెప్పిన ఐఐటీ ఇంజనీర్




సాఫ్ట్‌వేర్ రంగంలో లేఆఫ్స్ సునామీ, ఏఐ భయాల మధ్య కెరీర్ సేఫ్టీ పై సరికొత్త చర్చ మొదలైంది. ××లో చదివి, అమెరికన్ టెక్ కంపెనీలో ఉద్యోగం కోల్పోయిన ఒక ఇంజనీర్ రెడ్డిట్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఐఐటీ నుంచి వచ్చిన ఇంజనీర్‌గా చెబుతున్నా.. భారతదేశంలో మెడికల్ రంగం మాత్రమే అత్యంత సురక్షితమైనది, ఏఐ కూడా దానిని తాకలేదు అంటూ అతను పెట్టిన పోస్ట్ నెటిజన్లను ఆలోచనలో పడేసింది. కంపెనీలు ఉద్యోగులను తీసేస్తూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై పెట్టుబడులు పెంచుతుండటంతో టెక్ రంగంలో మనుగడ కష్టంగా మారిందని ఐఐటీ గ్రాడ్యుయేట్ వాపోయాడు. ఐఐటీ ట్యాగ్ ఉండి, పెద్ద పెద్ద కంపెనీల నుంచి రిఫరల్స్ తెచ్చుకున్నా.. గత రెండు నెలలుగా కనీసం ఒక్క ఇంటర్వ్యూ కాల్ కూడా సాధించలేకపోయానని తన బాధను పంచుకున్నాడు. దీనికంటే వీదీదీూ చదివిన డాక్టర్లకు లైఫ్ లాంగ్ జాబ్ గ్యారెంటీ ఉంటుందని, సమాజంలో గౌరవంతో పాటు అనుభవం పెరిగేకొద్దీ నెలకు రూ.5 లక్షల నుండి రూ.6 లక్షల వరకు ఈజీగా సంపాదించవచ్చని అభిప్రాయపడ్డాడు. ఈ పోస్టుపై నెటిజన్లు భిన్నంగా స్పందించారు. డాక్టర్ల జీవితాల్లో ఉండే అసలు కష్టాలను ఇంజనీర్లు తక్కువ చేసి చూస్తున్నారని కొందరు కామెంట్ చేశారు. ఒక మెడికల్ స్టూడెంట్ డాక్టర్‌గా స్థిరపడటానికి కనీసం 12 ఏళ్ల కఠోర శ్రమ పడి యవ్వనం మొత్తాన్ని చదువుకే అంకితం చేయాల్సి ఉంటుందని గుర్తుచేశారు. ఇంజనీర్లు 4 ఏళ్లలోనే సంపాదన మొదలుపెట్టి చిన్న వయసులోనే సెటిల్ అవుతారని, అందుకే చాలామంది డాక్టర్లు తమ పిల్లలను వైద్య వృత్తిలోకి పంపడానికి ఇష్టపడరని అంటున్నారు.

మరికొందరైతే కార్పొరేట్ టెన్షన్లు, ఏఐ భయాలు అసలు ఏమీ లేని ఏకైక సేఫ్ జోన్ గవర్నమెంట్ ఉద్యోగాలే అంటున్నారు. ప్రైవేట్ రంగంలో నిరంతరం స్కిల్స్ అప్‌డేట్ చేసుకోకపోతే ఉద్యోగాలు ఊడతాయని, అదే ప్రభుత్వ టీచర్, అడ్మినిస్ట్రేటివ్ ఉద్యోగాల్లో ఉంటే ఎలాంటి టెక్నాలజీ మార్పులైనా కెరీర్‌ను ఏమీ చేయలేవని పేర్కొన్నారు. మొత్తానికి ఏఐ కాలంలో ఏ కెరీర్ సేఫ్ అనే చర్చ టెక్, మెడికల్, ప్రభుత్వ రంగాల మధ్య ఆసక్తికరంగా మారింది.

# సీనియర్ సిటిజన్స్‌కు బంపర్ ఛాన్స్: నెలకు రూ.34వేలు వడ్డీ తెచ్చిపెట్టే పోస్టల్ స్కీమ్.. ఎంత ఇన్వెస్ట్ చేయాలంటే?

దేశంలో పదవీ విరమణ చేసిన సీనియర్ సిటిజన్లకు అత్యంత ప్రజాదరణ పొందిన, సురక్షితమైన ప్రభుత్వ పొదుపు పథకాల్లో 'సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్' (ాజూూ) మొదటి వరుసలో ఉంటుంది. మార్కెట్ రిస్కులతో సంబంధం లేకుండా.. జీవితాంతం కష్టపడి దాచుకున్న మూలధనానికి పూర్తి రక్షణ కల్పిస్తూ స్థిరమైన ఆదాయాన్ని అందించడం ఈ స్కీమ్ ప్రత్యేకత. ప్రస్తుతం ఇండియా పోస్ట్ రూల్స్ ప్రకారం.. ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక వ్యక్తి గరిష్టంగా రూ.30 లక్షల వరకు ఇందులో పెట్టుబడి పెట్టవచ్చు. దీనివల్ల భార్యాభర్తలు ఇద్దరూ కలిసి ఉమ్మడిగా గరిష్టంగా రూ.60 లక్షల వరకు డిపాజిట్ చేసుకునే అవకాశం కల్పించారు.ఒకవేళ వృద్ధ దంపతుల వద్ద రూ.50 లక్షల క్యాష్ ఉన్నట్లయితే.. దానిని ఈ స్కీమ్ లో పెట్టుబడి పెట్టడం ద్వారా ఎంత స్థిర ఆదాయం వస్తుందో లెక్కలు చూద్దాం. ప్రస్తుతం ఈ పథకానికి ప్రభుత్వం ఏడాదికి 8.2 శాతం వడ్డీని అందిస్తోంది. ఈ వడ్డీ రేటు 5 ఏళ్ల కాలపరిమితికి స్థిరంగా ఉంటుందని భావిస్తే.. రూ.50 లక్షల పెట్టుబడిపై ఏడాదికి రూ.4లక్షల 10వేలు వడ్డీ లభిస్తుంది. ఈ పథకంలో వడ్డీని ప్రతి మూడు నెలలకు ఒకసారి చెల్లిస్తారు. ఆ రకంగా ప్రతి త్రైమాసికానికి రూ.లక్షా 2వేల 500 అకౌంట్‌లో జమ అవుతుంది. దీనిని నెలవారీగా విభజిస్తే నెలకు సుమారు రూ. 34వేల 167 లభిస్తుంది. 5 ఏళ్ల కాలపరిమితి ముగిసేసరికి మొత్తం రూ.20లక్షల 50వేలు వడ్డీతో పాటు మొత్తం రూ. 70 లక్షల 50వేలు చేతికి అందుతాయి.పన్ను మినహాయింపుల విషయానికి వస్తే.. పాత పన్ను విధానంలో సెక్షన్ 80జ కింద రూ. లక్షా 50వేల వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది.

# యూరిక్ యాసిడ్ తగ్గించే బెస్ట్ ఫ్రూట్స్

ఈ మధ్య కాలంలో చాలా మంది అధిక యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్నారు. దీనిని హైప్ యూరిసెమియా అని కూడా అంటారు. దీని వలన కీళ్లు, మూత్రపిండ సమస్యలు ఎక్కువగా వస్తుంటాయి. కొన్ని సార్లు ఇది చాలా ప్రమాదకరం కూడా కావచ్చు. అందుకే అధిక యూరిక్ యాసిడ్ సమస్య తగ్గిపోవాలి అంటే తప్పకుండా ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలంట. ముఖ్యంగా కొన్ని రకాల పండ్లు తినడం వలన యూరిక్ యాసిడ్ అనేది కంట్రోల్ అవుతుందంట. సిట్రస్ ఫ్రూట్స్ : సిట్రస్ ఫ్రూట్స్ అంటే, నిమ్మకాయ, నారింజ వంటి పండ్లు. వీటిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. అంతే కాకుండా ఇవి ఆరోగ్యానికి చాలా విధాలుగా మేలు చేస్తాయి. ముఖ్యంగా అధిక యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి రోజూ మీ డైట్‌లో వీటిని చేర్చుకోవడం వలన ఇవి మూత్ర పిండాల పనితీరును మెరుగు పరిచి, మూత్రం ద్వారా యూరిక్ యాసిడ్ విసర్జనను పెంచుతుంది. అలాగే శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపిస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ తప్పకుండా మీ డైట్‌లో నిమ్మకాయను చేర్చుకోవాలంట.

బెర్రీస్ : బెర్రీస్‌లలో విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ సి, పాలీఫెనాల్స్ వంటివి పుష్కలంగా ఉంటాయి. అంతే కాకుండా ప్రతి రోజరూ వీటిని తినడం వలన ఇది శరీరానికి తక్షణ శక్తిని అందించి రోగిరోధక శక్తిని పెంచుతాయి. అయితే అంతే కాకుండా ఇవి యూరిక్ యాసిడ్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయంట. బెర్రీలలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వలన ఇవి మూత్రపిండాల ద్వారా విషాన్ని బయటకు పంపి, శరీరానికి మేలు చేస్తాయి. అరటి పండ్లు : అరటి ఆరోగ్యానికి చేసే మేలు గురించి ఎంత చెప్పినా తక్కువే. వీటిలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. అందువలన రోజుకు



ఒక అరటి పండు తినడం వలన ఇది యూరిక్ యాసిడ్ స్థాయిలను చాలా త్వరగా తగ్గిస్తుందంట. అంతేకాకుండా వాపులు, కీళ్ల నొప్పుల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.

పైనాపిల్ : పైనాపిల్ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో బ్రోమెలైన్ అనే ఎంజైమ్ ఉండటమే కాకుండా, సహజ శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. అందువలన దీనిని తీసుకోవడం వలన ఇది కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగించి, మూత్రపిండాల ఆరోగ్యానికి దోహద పడుతుంది.

# ఎండు చేపలు ఇష్టంగా తింటున్నారా? ఈ నిజాలు తెలిస్తే షాక్ అవుతారు!



నాన్ వెజ్‌ప్రియులు చాలా మందికి చేపలంటే మరింత ఇష్టం..చేపలలో పచ్చివి, ఎండు చేపలు రెండు రకాలు తినేవారు కూడా చాలా మంది ఉంటారు. పచ్చి చేపలు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో, ఎండు చేపలు కూడా ప్రయోజనకరం అంటున్నారు పోషకాహార నిపుణులు. వీటిలో అనేక పోషకాలు పుష్కలంగా ఉంటాయని చెబుతున్నారు. అయినప్పటికీ కొందరు మాత్రం వీటిని పొరపాటున కూడా తినకూడదని చెబుతున్నారు. చేపలను బాగా ఎండిబెట్టి అమ్ముతారు.. వీటిని ఎండు చేపలు అంటారు. వీటిని సాధారణంగా ఉప్పు కలిపి ఎండలో బాగా ఎండబెట్టి తయారు చేస్తారు. ఇలా తయారు చేసిన చేపలు మార్కెట్లో కూడా అమ్ముతారు. ఇక వీటితో రకరకాల వంటకాలు తయారు చేసుకుంటారు ఫిష్ ప్రియులు. ఇలా చేపలను ఎండ బెట్టడం వల్ల వాటిల్లో ఉండే నీరు పోతుంది. కానీ, పోషకాలు మాత్రం అలాగే ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఎండు చేపలు తింటే బ్రెయిన్ హెల్త్, కంటి చూపు, ఎముకల ఆరోగ్యం బాగుంటుంది. అయితే వీటిని అతిగా తినడం ఆరోగ్యానికి హానికరమని వైద్యులు చెబుతున్నారు. గుండె జబ్బులు ఉన్నావారు జీర్ణ సమస్యలతో ఇబ్బంది పడేవారు, చర్మ సమస్యలు, మూత్రపిండాల సమస్యలు

ఉన్నవారు ఎండు చేప తినకూడదని నిపుణులు చెబుతున్నారు.. ముఖ్యంగా, రక్తపోటు, షుగర్ ఎక్కువగా ఉన్నవారు కూడా ఎండు చేపను తినకూడదని అంటున్నారు. చర్మ సమస్యలు లేదా అలెర్జీలు ఉన్నవారు కూడా ఎండు చేపను తినకూడదట. అలా తింటే దద్దుర్లు, దురద, పొక్కులు లాంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎండు చేప తినేటప్పుడు మజ్జిగ, పెరుగు, ఆకుకూరలు లాంటి ఆహారాలను తినకూడదు. ఇది శరీరానికి హానికరం. కొన్నిసార్లు ఫుడ్ పాయిజన్ కూడా కావచ్చు. తలకు నూనె రాసుకుని స్నానం చేసే రోజున ఎండు చేప తినకూడదు. ముఖ్యంగా సైనస్ సమస్య, జలుబు, దగ్గు, ఆస్తమా సమస్య ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. తలకు నూనె రాసుకుని స్నానం చేసిన తర్వాత ఎండు చేప తింటే సమస్య మరింత పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

# రాత్రి పడుకునే ముందు నీళ్లు తాగితే ఏమవుతుంది..?


నీరు జీవనాధారం.. ఇది మనందరికీ తెలిసిన సత్యం. రోజంతా తగినంత నీరు తాగడం ఆరోగ్యానికి ఎంతో మేలని వైద్యులు చెబుతుంటారు. అయితే రాత్రి పడుకునే ముందు గ్లాసుడు నీళ్లు తాగడం వల్ల అద్భుత ప్రయోజనాలు ఉంటాయని కొందరు.. కాదు కాదు, అది నిద్రను చెడగొడుతుందని మరికొందరు వాదిస్తుంటారు. అసలు వాస్తవం ఏంటి? మానవ శరీరంలో నీరు ఎంత కీలకమైన పాత్ర పోషిస్తుందో మనందరికీ తెలిసిందే. మన శరీరంలో దాదాపు 60 నుండి 70 శాతం వరకు నీరే ఉంటుంది. అందుకే రోజూ కనీసం 8 గ్లాసుల నీరు తాగాలని వైద్యులు సూచిస్తుంటారు. అయితే రాత్రి పడుకునే ముందు నీరు తాగే విషయంలో మాత్రం భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఈ అలవాటు వల్ల ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని జాగ్రత్తలు పాటించకపోతే నిద్రకు భంగం కలిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

రాత్రి వేళ శరీరానికి సరైన మోతాదులో నీరు అందడం వల్ల అనేక లాభాలు ఉన్నాయి. రాత్రి పడుకునే ముందు నీరు తాగడం వల్ల శరీరంలోని విషతుల్యాలు బయటకు వెళ్లిపోతాయి. ఇది రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. శరీరం తన ఉష్ణోగ్రతను సమతుల్యం చేసుకోవడానికి హైడ్రేషన్ అవసరం. నీరు తాగడం వల్ల శరీరం చల్లబడి, ప్రశాంతమైన నిద్రకు సహకరిస్తుంది. గోరువెచ్చని నీరు తాగడం వల్ల కండరాల నొప్పి తగ్గడమే కాకుండా, జీర్ణక్రియ మెరుగుపడుతుంది. నిమ్మరసం కలిపిన నీరు తాగితే రోగనిరోధక శక్తి పెరిగి, చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. ప్రయోజనాలు ఉన్నాయని చెప్పి, పడుకునే ముందు అతిగా నీరు తాగితే నోక్టోరియా అనే సమస్య వచ్చే అవకాశం ఉంది. ఎక్కువ నీరు తాగడం వల్ల రాత్రిపూట పదే పదే మూత్ర



విసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. దీనివల్ల గాఢ నిద్రకు భంగం కలుగుతుంది. సరైన నిద్ర లేకపోవడం వల్ల మరుసటి రోజు అలసట, తలనొప్పి, ఏకాగ్రత లోపించడం వంటివి జరుగుతాయి. దీర్ఘకాలంలో ఇది గుండె ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపవచ్చు. నీరు తాగిన వెంటనే పడుకోవడం కంటే ఒక క్రమపద్ధతిని పాటించడం ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు. నిద్రపోవడానికి కనీసం 2 గంటల ముందే చివరిసారిగా నీరు తాగడం మంచిది.రాత్రి భోజనం చేసిన గంట తర్వాత నీరు తాగడం వల్ల జీర్ణక్రియ సజావుగా సాగుతుంది.పడుకునే ముందు దాహం వేస్తే గ్లాసుల కొద్దీ కాకుండా కేవలం కొన్ని గుక్కల నీరు మాత్రమే తాగాలి. హైడ్రేటెడ్‌గా ఉండటం ఆరోగ్యానికి మేలు చేస్తుంది, కానీ అది మన నిద్రను పాడుచేయకూడదు. కాబట్టి పడుకునే ముందు సమయాన్ని బట్టి నీరు తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

## అవిసె గింజలతో లాభాలెన్నో..?



అవిసె గింజలు.. కేవలం ఆహారపు పదార్థమే కాక, ఆరోగ్యానికి విస్తృత ప్రయోజనాలను అందిస్తాయని ఆరోగ్య నిపుణులు కూడా పేర్కొంటున్నారు. అందుకే మనం తీసుకునే ఆహారంలో అవిసె గింజలను తప్పనిసరిగా చేర్చుకోవాలని సూచిస్తున్నారు. అవిసె గింజలు చిన్న గోధుమరంగు గింజల్లా ఉంటాయి.. కానీ వాటిలో పోషకాలు చాలా గొప్పగా ఉంటాయి. అవిసె గింజలు ఆహారంగా తీసుకోవడం వల్ల మన శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. శరీరానికి అనేక విటమిన్లు, ప్రోటీన్లు అందించడంతోపాటు శక్తిని అందిస్తాయి. అంతేగాక, అనేక వ్యాధుల నుంచి కాపాడుతుంది. అవిసె గింజలు.. కేవలం ఆహారపు పదార్థమే కాక, ఆరోగ్యానికి విస్తృత ప్రయోజనాలను అందిస్తాయని ఆరోగ్య నిపుణులు కూడా పేర్కొంటున్నారు. అందుకే మనం తీసుకునే ఆహారంలో అవిసె గింజలను తప్పనిసరిగా చేర్చుకోవాలని సూచిస్తున్నారు. గుండెకు మేలు.. అవిసె గింజలలో ఉన్న ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు (ఒఎం) హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి రక్తనాళాల్లోని కొవ్వును తగ్గించి, రక్తప్రవాహాన్ని సులభతరం చేస్తాయి. దీంతో గుండె సంబంధ వ్యాధులు తగ్గిపోతాయి.రక్తనాళాల్లో లిపిడ్ స్థాయిల సమతుల్యం.. హృదయపోటు, అథెరోస్క్లెరోసిస్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి.. అవిసె గింజలు సెల్‌ఫైబర్ (పరిమితి, అణు ఫైబర్)లో ధనంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను సులభతరం చేస్తాయి. అంతేగాక, కడుపు నొప్పి, కబ్జ్ సమస్యలను తగ్గిస్తాయి. ఆహారంలోని పాడైన ఫ్యాట్లు, చక్కెరలను శరీరంలో సమీకరించి నిల్వ చేసుకోవడాన్ని తగ్గిస్తాయి. మధుమేహం నియంత్రణ.. అవిసె గింజలలో ఘన ఫైబర్, లిగ్నాన్లు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. రక్తంలో గ్లూకోజ్ పెరుగుదలని తగ్గిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్న వ్యక్తులకు ఉపయోగకరంగా ఉంటాయి. కేన్సర్ నివారణ.. అవిసె గింజలలో ఉండే లిగ్నాన్లు అనేవి ఫైటోఎస్ట్రోజెన్స్‌గా పనిచేస్తాయి. ఇవి కొన్ని కేన్సర్ రకాల (మొదటి స్థానంలో ప్రొస్టేట్, స్తన కేన్సర్) యొక్క వృద్ధి అవకాశాలను తగ్గిస్తాయి.బరువు నియంత్రణ.. అవిసె గింజలు ఆకలిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల పొట్ట పొడవుగా నిండినట్లు ఉంటుంది. తక్కువ కాలరీలు తీసుకోవడంలో సహాయపడుతుంది.

## చాప కింద నీరులా కబలిస్తున్న సైలెంట్ కిల్లర్!

ఈ భూమిపై ఒత్తిడి లేని వారు ఉండటం సాధ్యమే? అనేంతగా ఇదీ మన జీవితాలను ఆక్రమించింది. ఆర్థిక సమస్యలు, ఆఫీసు పని, కుటుంబ బాధ్యతలు వంటి వివిధ కారణాలు లోపలి నుంచి మనల్ని కుంగదీస్తూ ఉంటాయి. కానీ మీకు తెలుసా... మీరు అనుభవించే ఈ ఒత్తిడి మీకు తెలిసినా.. తెలియకపోయినా.. అకాల వృద్ధాప్యానికి దారితీస్తుంది. నేటి కాలంలో స్ట్రెస్ జీవితంలో ఒక భాగమైపోయింది. ఎంతగా అంటే.. ఈ భూమిపై ఒత్తిడి లేని వారు ఉండటం సాధ్యమే? అనేంతగా ఇదీ మన జీవితాలను ఆక్రమించింది. ఆర్థిక సమస్యలు, ఆఫీసు పని, కుటుంబ బాధ్యతలు వంటి వివిధ కారణాలు లోపలి నుంచి మనల్ని కుంగదీస్తూ ఉంటాయి. కానీ మీకు తెలుసా? మీరు అనుభవించే ఈ ఒత్తిడి మీకు తెలిసినా.. తెలియకపోయినా.. అకాల వృద్ధాప్యానికి దారితీస్తుంది. అవును.. అతిగా ఆలోచించడం వల్ల జుట్టు రాలడం నుంచి గుండె జబ్బుల వరకు అనేక సమస్యలు వస్తాయి. అంతేకాకుండా ఒత్తిడికి నిరంతరం గురికావడం వల్ల మన శరీరంలో 'కార్టిసాల్' వంటి ఒత్తిడి హార్మోన్లు అధికంగా విడుదలవుతాయి. ఇవి విషం కంటే ప్రమాదకరమైనవి. గుండె, మెదడు, జీర్ణవ్యవస్థను దెబ్బతీస్తాయి. ఆరోగ్యానికి హాని కలిగించే ఒత్తిడి వల్ల శరీరానికి ఏమి జరుగుతుందో? దానిని నివారించడానికి ఏమి చేయాలో? ఒత్తిడి పెరిగినప్పుడు, కార్టిసాల్, అడ్రినలిన్ అనే హార్మోన్లు అధికంగా విడుదలవుతాయి. ఇది రక్తపోటుని పెంచుతుంది. గుండెపై ఒత్తిడిని కలిగిస్తుంది.ఒత్తిడి వల్ల అసిడిటీ, మలబద్ధకం, జీర్ణవ్యవస్థ మందగిస్తుంది. కొంతమందికి ఆకలి తగ్గుతుంది. మరికొందరు అతిగా తిని బరువు పెరుగుతారు. స్త్రీలకు పీరియడ్స్ సమస్యలు ఎదురవుతాయి. పురుషులు హార్మోన్ల అసమతుల్యతను అనుభవించవచ్చు. ఇది వంధ్యత్వానికి కూడా దారితీస్తుంది. జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఏకాగ్రత లేకపోవడం, నిర్ణయాలు తీసుకోలేకపోవడం వంటివి సంభవించవచ్చు. ఒత్తిడిని నివారించడానికి చిట్కాలు? ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం లేదా యోగా చేయాలి. ప్రతిరోజూ 7-8 గంటలు మంచి నిద్ర పోవాలి. సానుకూల మనస్తత్వాన్ని అలవర్చుకోవాలి. అవసరమైతే చికిత్స కూడా తీసుకోవాలి.

## రక్తపోటు సరిగ్గానే చెక్ చేసుకుంటున్నారా?

రక్తపోటు తరచూ ఇంట్లోనో లేక ఆస్పత్రికి వెళ్లో చెక్ చేసుకోవడం నేటి కాలంలో సాధారణం అయిపోయింది. ముఖ్యంగా బీపీ చెకింగ్‌కి చాలా మంది ఇంట్లోనే చెక్ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. అధిక రక్తపోటుతో బాధపడుతున్న వ్యక్తులు రక్తపోటును తనిఖీ చేయడంలో కొన్ని తప్పులు చేస్తుంటారు. దీని వల్ల తప్పుడు రీడింగ్ వస్తుంది. నేటి జీవన శైలి కారణంగా చిన్న వయసులోనే బీపీ, డయాబెటిస్ పలకిరిస్తున్నాయి. దీంతో తరచూ వీటిని ఇంట్లోనో లేక ఆస్పత్రికి వెళ్లో చెక్ చేసుకోవడం పరిపాటై పోయింది. ముఖ్యంగా బీపీ చెకింగ్‌కి చాలా మంది ఇంట్లోనే చెక్ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. అధిక రక్తపోటుతో బాధపడుతున్న వ్యక్తులు రక్తపోటును తనిఖీ చేయడంలో కొన్ని తప్పులు చేస్తుంటారు. దీని వల్ల తప్పుడు రీడింగ్ వస్తుంది. జనరల్ ప్రాక్టీషనర్ డాక్టర్ విశాఖ ఖచ్చితమైన రీడింగ్ పొందడానికి అనుసరించే పద్ధతి గురించి చెబుతున్నారు. సాధారణంగా రక్తపోటును తనిఖీ చేసేటప్పుడు తెలిసో.. తెలియకో.. చేసే తప్పులు రీడింగ్‌ను ఎలా పెంచుతాయో లేదా తగ్గిస్తాయో ఆమె ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో వివరించారు. శారీరక శ్రమ లేదా భావోద్వేగ ఒత్తిడి తర్వాత వెంటనే రక్తపోటును కొలవడం సాధారణంగా అందరూ చేసే తప్పు. ఇది సిస్టోలిక్ రక్తపోటును తప్పుగా పెంచుతుంది. ఇటువంటి రీడింగ్‌లు వ్యక్తి వాస్తవ బేస్‌లైన్ స్థాయిలను వెల్లడించదు. బీపీ చెకప్ చేసుకునే ముందు ఐదు నిమిషాలు నిశ్శబ్దంగా కూర్చోవడం మంచిది. చెకప్ సమయంలో కూర్చునే తప్పుడు భంగిమ కూడా రీడింగ్‌ను ప్రభావితం చేస్తుంది. కాళ్ళు అడ్డంగా పెట్టుకుని, వేలాడిస్తూ.. తగినంత వీపు మద్దతు లేకుండా కూర్చున్నప్పుడు రక్తపోటు రీడింగ్‌లు 10 ఎఎఊణ నుంచి 15 ఎఎఊణ వరకు పెరుగు తాయి. రీడింగ్ సమయంలో వీపు భాగం కుదురుగా ఉంచాలి. రెండు పాదాలు నేలపై ఉంచాలనే విషయాలు నిర్ధారించుకోవాలి. ఇలా చేస్తే చెకప్ సక్రమంగా ఉంటుంది. చేయి వేలాడదీయడం లేదా సపోర్ట్ లేకుం డా ఉండటం మరొక సాధారణ తప్పు. చేయి గుండె స్థాయి కంటే తక్కువ గా ఉంచినట్లయితే తప్పుగా అధిక రక్తపోటు రీడింగ్ వస్తుంది. అదేవిధంగా చేయి చాలా ఎత్తుగా పైకి లేపినా తప్పుగా తక్కువ రీడింగ్ వస్తుంది.

# సోదరుడు హార్దిక్‌తో గొడవలు.. రూమర్లపై స్పందించిన కృనాల్ పాండ్య

తమ్ముడు హార్దిక్ పాండ్యతో విభేదాలు లేవని స్పష్టం చేసిన కృనాల్

తమ మధ్య ఆరోగ్యకరమైన చర్చే జరుగుతుందని వెల్లడి

పాండ్య కుటుంబంలో 10 ఐపీఎల్ ట్రోఫీలు ఉన్నాయన్న కృనాల్

ఐపీఎల్ 2026 మ్యాచ్ సందర్భంగా మొదలైన పుకార్లు

సోషల్ మీడియా ప్రచారానికి ఫుల్‌స్టాప్ పెట్టిన కృనాల్ పాండ్య



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా ఆల్‌రౌండర్లు, పాండ్య సోదరులైన కృనాల్, హార్దిక్ మధ్య విభేదాలు తలెత్తాయంటూ వస్తున్న వార్తలపై కృనాల్ పాండ్య స్పందించాడు. తమ మధ్య ఎలాంటి గొడవలు లేవని, తమ బంధం మైదానంలోనూ, బయట కూడా చాలా బలంగా ఉందని స్పష్టం చేశాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో హార్దిక్ ఔటైనప్పుడు కృనాల్ ఉత్సాహంగా సంబరాలు చేసుకున్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీనికి తోడు, ఆర్సీబీ టైటిల్ గెలిచిన తర్వాత హార్దిక్ తన సోదరుడిని అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయకపోవడంతో ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయనే ప్రచారం మొదలైంది. ఈ ఊహాగానాలపై కృనాల్ స్పందిస్తూ, “మేమిద్దరం కలిసే క్రికెట్ ఆడాం. ఆటలోని వ్యూహాలు, టెక్నిక్ గురించి ఎప్పుడూ

చర్చించుకుంటాం. మా మధ్య ఆరోగ్యకరమైన చర్చే ఉంటుంది. ఒకే క్రీడలో ఇద్దరు సోదరులు ఉన్నప్పుడు ఒకరికొకరు అండగా నిలుస్తారు. దేవుడి దయవల్ల పాండ్య కుటుంబంలో 10 ఐపీఎల్ ట్రోఫీలు ఉండటం చిన్న విషయం కాదు” అని వివరించాడు. హార్దిక్ 5, తాను 5 ఐపీఎల్ టైటిళ్లు గెలిచామని తెలిపాడు.

# పంత్ పరిస్థితులకు తగ్గట్లుగా ఆడాలి.. అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డష్కాటే సూచన

ఆఫ్ఘన్‌తో శనివారం ఏకైక టెస్ట్ సిరీస్ ప్రారంభం

వైస్ కెప్టెన్సీ తొలగింపుపై పంత్‌కు బాధలేదన్న అసిస్టెంట్ కోచ్

నాయకత్వానికి అధికారిక పదవులు అవసరం లేదని వ్యాఖ్య

సరైన నిర్ణయాలు తీసుకోవడంపైనే దృష్టి పెట్టాలని సూచన



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమ్‌ఇండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా తన బ్యాటింగ్ శైలిని మార్చుకోవాలని భారత జట్టు అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డష్కాటే సూచించాడు. ఆఫ్ఘనిస్థాన్‌తో శనివారం ప్రారంభం కానున్న ఏకైక టెస్టు మ్యాచ్‌కు ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. నాయకుడిగా ఎదగడానికి అధికారికంగా ఎలాంటి పదవులు అవసరం లేదని డష్కాటే అభిప్రాయపడ్డాడు. ఆటలో జట్టు పరిస్థితిని బట్టి సరైన నిర్ణయాలు తీసుకోవడంపైనే పంత్ దృష్టి పెట్టాలని సూచించాడు. గత నెలలో ఆఫ్ఘనిస్థాన్ టెస్టు కోసం జట్టును ప్రకటించిన సమయంలో పంత్‌ను బీసీసీఐ వైస్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తొలగించిన విషయం తెలిసిందే.

ఈ నిర్ణయంపై స్పందించిన డష్కాటే.. వైస్ కెప్టెన్ పదవి నుంచి తీసేయడంపై పంత్‌కు ఎలాంటి ఫిర్యాదులు లేదా అభ్యంతరాలు లేవని స్పష్టం చేశాడు. అతడు ఈ మార్పును చాలా సానుకూలంగా తీసుకున్నట్లు చెప్పాడు. పంత్ ఇప్పటివరకు 49 టెస్టుల్లో 42.91 సగటుతో మొత్తం 3,476 పరుగులు చేశాడు. అతడి దూకుడుగా ఆడే శైలి భారత్‌కు ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించినప్పటికీ.. కొన్నిసార్లు అనవసరమైన షాట్లు ఆడి వికెట్ పారేసుకుంటారనే విమర్శలు ఉన్నాయి. ఇటీవల దక్షిణాఫ్రికాతో స్వదేశంలో జరిగిన టెస్ట్ సిరీస్‌లో పంత్ ఘోరంగా విఫలమయ్యాడు. కేవలం 12.25 సగటుతో 49 పరుగులు మాత్రమే చేయగలిగాడు.

వైస్ కెప్టెన్సీ కోల్పోయినప్పటికీ ఆఫ్ఘన్‌తో జరిగే టెస్టు మ్యాచ్ కోసం ఎంపిక చేసిన 15 మంది సభ్యుల భారత జట్టులో పంత్ కొనసాగుతున్నాడు. ఈ సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా.. కేఎల్ రాహుల్ వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాడు. పంత్‌తో పాటు యశస్వీ జైస్వాల్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, మానవ్ సుతార్, గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబే, ధ్రువ్ జురెల్ ఈ జట్టులో చోటు దక్కించుకున్నారు.

# కెప్టెన్‌గా డెబ్యూ మ్యాచ్‌లోనే కుమ్మేసిన కుశాల్ మెండిస్.. వెస్టిండీస్‌పై శ్రీలంక ఘన విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ ఫ్యాన్స్ అంతా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల గాయాల టెన్షన్‌లో ఉంటే.. అక్కడ కింగ్‌స్టన్ వేదికగా జరిగిన శ్రీలంక వర్సెస్ వెస్టిండీస్ తొలి వన్డే మ్యాచ్ మాత్రం నెక్స్ట్ లెవెల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇచ్చింది. లంక జట్టు ఆల్‌రౌండ్ పర్ఫార్మెన్స్‌తో దుమ్మురేపి 41 రన్స్ తేడాతో విండీస్‌ను ఓడించింది. ఈ విజయంతో 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో శ్రీలంక 1--0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

**లంక బ్యాటర్ల రచ్చ.. బోర్డుపై 300ం రన్స్:**

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక.. వెస్టిండీస్ బౌలర్లకు చుక్కలు చూపించారు. నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 303 పరుగులు చేసింది. ఓపెనర్ పతుమ్ నిస్సాంక (103 బంతుల్లో 79) బలమైన పునాది వేయగా, ఆ తర్వాత కెప్టెన్ కుసాల్ మెండిస్ వన్-సైడ్ గేమ్‌తో రెచ్చిపోయి కేవలం 62 బంతుల్లోనే 72 రన్స్ చేశాడు. మిడిల్ ఓవర్లలో చరిత్ అసలంక (45) సపోర్ట్ ఇవ్వగా.. చివర్లో జనిత్ లియనాగే 44 రన్స్ చేసి నాటౌట్‌గా నిలవడంతో లంక స్కోరు 300ం మార్క్‌ని అందుకుంది. కరేబియన్ బౌలర్లలో రోస్టన్ చేజ్, మాథ్యూ ఫోర్డ్, జేడెన్ సీల్స్ తలో రెండు వికెట్లు పడగొట్టారు.

**చమీరా స్పెల్‌కు ఖేల్ ఖతామ్:**

304 పరుగుల భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన వెస్టిండీస్.. స్టార్టింగ్‌లో బాగానే ఆడింది. ఓపెనర్ జస్టిన్ గ్రీవ్స్ (38 బంతుల్లో 45), కెప్టెన్ షాయ్ హోప్ (66 బంతుల్లో 56) బాధ్యతాయుతంగా ఆడుతూ లంక బౌలర్లపై ప్రెజర్ పెట్టారు. కానీ మిడిల్ ఓవర్లలో లంక పేసర్ దుశ్మంత చమీరా అసలు పిక్చర్ చూపించాడు. తన పవర్‌ఫుల్ బౌలింగ్‌తో విండీస్ బ్యాటింగ్ లైన్‌అప్‌ను పూర్తిగా కొల్లాప్స్ చేశాడు. కీసీ కార్టీ (27), రోస్టన్ చేజ్ (33), గుడకేష్ మోటి (22) కాసేపు క్రీజులో నిలబడినా.. వరుస విరామాల్లో వికెట్లు తీయడంతో వెస్టిండీస్ కోలుకోలేకపోయింది. చివర్లో షమర్ జోసెఫ్ (23) పోరాడినప్పటికీ ఫలితం దక్కలేదు.. విండీస్ 49.2 ఓవర్లలో 262 రన్స్ కే ఆలౌట్ అయింది.

**లంక నెక్స్ట్ లెవెల్ బౌలింగ్ పర్ఫార్మెన్స్:**

శ్రీలంక బౌలర్లలో చమీరా ఒంటరిగా 4 వికెట్లు పడగొట్టి విండీస్ నడుం విరవగ్గా, స్పిన్నర్ మహేష్ తీక్షణ రెండు వికెట్లు తీసుకోగా, వనిందు హసరంగా, చరిత్ అసలంక తలో వికెట్ తీసి విండీస్ ని ఓడించారు. కాగా కెప్టెన్సీ ప్రెజర్‌ని పక్కన పెట్టి.. బ్యాటింగ్‌లో 72 రన్స్‌తో అదిరిపోయే కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన కుశాల్ మెండిస్‌కు ‘ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్’ అవార్డు లభించింది.

# మోడ్రన్ లుక్‌లోనూ మెరిసిన ఐశ్వర్య మీనన్



ఓటీటీ ప్రేక్షకులను నవ్వులతో ముంచెత్తిన ప్రముఖ హాస్య ధారావాహిక ‘సేవ్ ది టైగర్స్’ఇప్పుడు మూడో సీజన్‌తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే రెండు భాగాలతో విశేష ఆదరణ పొందిన ఈ సిరీస్, ఈసారి మరింత వినోదం, కొత్త కథా మలుపులు, ఊహించని ఫాంటసీ అంశాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. జూన్ 19 నుంచి ప్రముఖ డిజిటల్ వేదికలో ప్రసారం కానున్న ఈ సిరీస్‌కు సంబంధించిన ప్రచార చిత్రాన్ని తాజాగా విడుదల చేయగా, అది సామాజిక మాధ్యమాల్లో మంచి స్పందన ను సొంతం చేసుకుంటోంది. ప్రచార చిత్రం ప్రారంభం నుంచే వినోదభ రితంగా సాగుతుంది. పెళ్లి తర్వాత తమ జీవితాలు ఎలా మారిపోయాయో ముగ్గురు స్నేహితులు సరదాగా చెప్పుకునే సన్నివేశాలు ఆకట్టు కుంటాయి. కుటుంబ జీవితంలో ఎదురయ్యే చిన్న చిన్న సంఘ టనలను హాస్యంతో మేళవిస్తూ కథను ముందుకు తీసుకెళ్లిన విధానం ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. గత రెండు సీజన్లలో మాదిరిగానే ఈసారి కూడా భార్యాభర్తల మధ్య జరిగే సరదా సంఘటనలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నా యి. అయి-ంతే ఈ సీజన్‌లో ప్రత్యేకత ఏమిటంటే ఫాంటసీ అంశాల కలయిక. ఒక సందర్భంలో స్వర్గలోకంలోని దేవేంద్రుడి పాత్రలో ప్రముఖ హాస్య నటుడు వెన్నెల కిషోర్ కనిపించడం కథకు కొత్త మలుపును తీసుకువచ్చింది. అతని ప్రవేశం తర్వాత ముగ్గురు స్నేహితుల జీవితాలు పూర్తిగా మారిపోతాయి. సాధారణ జీవితాన్ని గడుపుతున్న వారు ఒక్కసారిగా సమాజంలో ఉ న్న త స్థానాలకు చే రుకోవడం కథలో ప్రధాన ఆసక్తికర అంశంగా మా రింది. ఒకరు ప్ర జా ప్ర తి ని ధి గా ఎదగగా, మరొకరు ప్రముఖ రచయితగా గుర్తింపు పొందుతారు. ఇంకొకరు భారీ సంస్థకు ప్ర ధాన కార్యనిర్వాహక అధికారిగా బాధ్యతలు చేపడతారు. ఈ మార్పులు నిజంగానే జరిగాయా? లేక దైవకృపతో వచ్చిన అద్భుత పరిణామాలా? అన్న ప్రశ్నలకు సమాధానంగా కథ సాగనున్నట్లు ప్రచార చిత్రం ద్వారా తెలుస్తోంది. హాస్యంతో పాటు భావోద్వేగాలు, కుటుంబ బంధాలు, సామాజిక వ్యంగ్యం కూడా ఈసారి కథలో చోటు చేసుకున్నాయి. ప్రధాన పాత్రల్లో నటించిన ప్రియదర్శి, అభినవ్ గోమటం, చైతన్య కృష్ణ మరోసారి తమ సహజ నటనతో ఆకట్టుకున్నారు. వీరి భార్యల పాత్రల్లో నటించిన పావని గంగిరెడ్డి, జోర్దార్ సుజాత, దేవియాని శర్మలు కూడా కథకు బలంగా నిలిచారు. గత సీజన్లలో వీరి పాత్రలకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభించగా, ఈసారి మరింత బలమైన పాత్రలతో కనిపించనున్నట్లు తెలుస్తోంది.

# విమల్ థియేటర్‌లో ‘స్పిరిట్’ సందడి

## ప్రభాస్ రాకతో అభిమానుల్లో ఉత్సాహం!




భారతీయ సినీ రంగంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఒకటైన ‘స్పిరిట్’ షూటింగ్ హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించింది. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్ చిత్రం ఇప్పటికే దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇందులో ప్రభాస్ శక్తివంతమైన పోలీసు అధికారి పాత్రలో కనిపించనున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. తాజా షెడ్యూల్ కోసం చిత్రబృందం హైదరాబాద్‌లోని బాలానగర్ ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధ విమల్ థియేటర్‌ను ఎంపిక చేసింది. నాలుగు దశాబ్దాలకుపైగా చరిత్ర కలిగిన ఈ థియేటర్ నగరంలోని ప్రముఖ సింగిల్ స్క్రీన్ థియేటర్లలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఎన్నో విజయవంతమైన చిత్రాలకు వేదికగా నిలిచిన ఈ ప్రదేశంలో ఇప్పుడు ‘స్పిరిట్’కు సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ప్రభాస్ ఈ షెడ్యూల్‌లో పాల్గొంటున్నారనే సమాచారం బయటకు రావడంతో అభిమానులు పెద్ద సంఖ్యలో థియేటర్ పరిసర ప్రాంతాలకు చేరుకుంటున్నారు. అభిమానుల రద్దీ పెరగడంతో చిత్ర యూనిట్ ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసింది. పోలీసుల సహకారంతో షూటింగ్ ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రూపొందిస్తున్నారు. యాక్షన్, భావోద్వేగాలు, నేర పరిశోధన అంశాల కలయికతో కథ సాగనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ప్రభాస్‌ను ఇప్పటివరకు కనిపించని కొత్త కోణంలో ఈ సినిమాలో చూపించబోతున్నారనే ప్రచారం అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో కథానాయికగా త్రిప్తి డిమ్రి నటిస్తోంది. అలాగే వివేక్ ఒబెరాయ్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. ఇతర ముఖ్య పాత్రల్లో పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ‘స్పిరిట్’ చిత్రం 2027 మార్చి 5న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది. ఈ చిత్రంపై ప్రభాస్ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965